www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

సంపుటి - 3    సంచిక -133 సోమవారం 11 ఆగస్టు 2025    ఎడిటర్ : మారేపల్లి అశోక్    పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# టాప్ స్పీడ్ లో భారత్

## మూడో అతి పెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదగబోతోంది : మోడీ

బెంగళూరులో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ లతో కలిసి ప్రధానిమెట్రో రైడ్
మెట్రోలో ప్రధానికి ఇరువైపులా కూర్చుని ముచ్చటించిన కాంగ్రెస్ నేతలు
టెక్ హబ్ ఎలక్ట్రానిక్స్ సిటీని కలుపుతూ ఎల్లో లైన్ మెట్రో ప్రారంభం
మూడు వందే భారత్ రైళ్లకు పచ్చజెండా





**బెంగళూరు ఆగస్టు 11ప్రజావినికిడి:** భారత ఆర్థిక వ్యవస్థ శరవేగంగా పురోగమిస్తోందని ప్రధాని మోడీ స్పష్టంచేశారు. బెంగళూరులో మెట్రో రైలు ఫేజ్ 3 పనులకు ఆ దివారం శంకుస్థాపన తరువాత జరిగిన సభలో ప్రధాని మాట్లాడారు. అమెరికా అధ్యక్షులు డొ నాల్డ్ ట్రంప్ ఇటీవలి వ్యాఖ్యలకు పరోక్షంగా షా క్ ఇచ్చారు. బెంగళూరుకు వచ్చిన ప్రధాని బెం గళూరును, ఇక్కడి యువత ఐటి ఘనతను కొనియాడారు దేశం మూడో అతి పెద్ద ఆర్థిక శక్తిగా దూసుకువెళ్లుతోంది. ఇది అనన్య సాధ్య వేగవం త ప్రయాణం అన్నారు.మిగతాది 2లో...

# ప్రజల మద్దతు కోసం 'ఓట్ చోరీ' వెబ్ సైట్

## ఆవిష్కరించిన రాహుల్ గాంధీ

- ఈసీఐకి వ్యతిరేకంగా 'ఓట్ చోరీ' పేరుతో రాహుల్ గాంధీ ప్రచారం
- డిజిటల్ ఓటర్ల జాబితా విడుదల చేయాలని డిమాండ్
- ప్రజల మద్దతు కోసం ప్రత్యేక వెబ్‌సైట్, మిస్డ్ కాల్ నంబర్ విడుదల
- సోమవారం ఈసీఐ కార్యాలయానికి ఇండియా కూటమి ఎంపీల నిరసన ర్యాలీ
- రాహుల్ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేసిన ఎన్నికల సంఘం
- ఇండియా కూటమి ఎంపీలకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విందు

**ఆగస్టు 11ప్రజావినికిడి:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) లక్ష్యంగా తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేశారు. డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలన్న తన డిమాండ్‌కు ప్రజల మద్దతు కూడగట్టేందుకు 'ఓట్ చోరీ' పేరుతో నేడు ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతోందని, దానిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ ప్రచారానికి సంబంధించి రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను పంచుకున్నారుమిగతాది 2లో....




# 15 నుంచి ఫాస్టాగ్ వార్షిక పాస్




**హైదరాబాద్ ఆగస్టు 11ప్రజావినికిడి:** భా రత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఎఐ) వాహనదారులకు ఒక శుభవార్త అందించింది. టోల్ ప్లాజాల వద్ద చెల్లింపులను మ రింత సులభతరం చేసేందుకు 'ఫాస్టాగ్ వార్షిక పాస్'ను ప్రవేశపెట్టనుంది. ఈ కొత్త పథకం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి రానుంది. తరచుగా జాతీయ రహదారులపై ప్ర యాణించే వారికి పదేపదే రీఛార్జ్ చే సుకునే శ్రమను తగ్గించడమే ఈ ప థకం ముఖ్య ఉద్దేశం. ఈ వార్షిక పా స్ ధరను రూ. 3,000గా నిర్ణయించారు. ఈ మొత్తాన్ని చెల్లించిన ప్రైవే ట్ వాహన యజమానులు ఏడాది పాటు లేదా 200 ట్రిప్పుల వరకు టో ల్ చెల్లించాల్సిన అవసరం ఉండదు.మిగతాది 2లో...

# ముంపు ప్రాంతాల్లో సీఎం

- హైదరాబాద్‌లో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- అమీర్‌పేట్ గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన
- స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి
- సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు



# బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కండువా కప్పి ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర చీఫ్
గువ్వలతో పాటు మరికొందరు నియోజకవర్గ నేతలు కూడా బీజేపీలో చేరిక
బీఆర్ఎస్‌లో సరైన గుర్తింపు లేదనే అసంతృప్తితో ఉన్న గువ్వల
ఆయన చేరికతో తమ పార్టీ మరింత బలపడుతుందన్న బీజేపీ నేతలు
కొద్దిరోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఊహాగానాలకు ముగింపు



# వానలే,, వానలు

**హైదరాబాద్: ఆగస్టు 11ప్రజావినికిడి:** రాష్ట్రంలోని పలు జిల్లాలో 17వ తేదీ వరకు భారీ వ ర్షాలు కురుస్తాయని భారత వాతవరణ కేంద్రం వెల్లడించింది. 13వ తేదీ వరకు పశ్చి మ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీంతో భారీ నుం చి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పలు జి ల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిం ది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉదయం, మ ధ్యాహ్నం మిగతాది 2లో...

# చిన్న పట్టణాలకూ ఐటీ...

## కేసీఆర్ విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న కేటీఆర్

ఆదిలాబాద్ ఐటీ టవర్ నిర్మాణంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పందన
చిన్న పట్టణాలకు కూడా ఐటీ విస్తరణను కొనసాగించాలని ప్రభుత్వానికి సూచన
కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే టైర్-2 నగరాల్లో ఐటీ హబ్‌లకు శ్రీకారం
స్థానిక యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా ఐటీ టవర్ల నిర్మాణం

**ఆగస్టు 11ప్రజావినికిడి:** చిన్న పట్టణాలకు ఐటీ రంగాన్ని విస్తరించే విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన కృషిని కొనసాగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ ఆకాంక్షించారు. ఆదివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందిస్తూ, "కేసీఆర్ ప్రభుత్వ హయాంలో టైర్-2 నగరాలకు ఐటీని తీసుకెళ్లడం మా ప్రాధాన్యతగా ఉండేది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి కృషి చేస్తుందని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు.



# జనసేన కార్యాలయంలో తెలంగాణ మంత్రులు

వివాహ కార్యక్రమం కోసం మంగళగిరి వచ్చిన తెలంగాణ మంత్రులు
జనసేన పార్టీ కార్యాలయం హెలిప్యాడ్‌లో దిగిన హెలికాప్టర్
ఉప ముఖ్యమంత్రి భట్టి బృందానికి పవన్ కల్యాణ్ తరఫున స్వాగతం
స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హరిప్రసాద్
తిరుగు ప్రయాణంలో మంత్రులకు కొండపల్లి బొమ్మలు బహూకరించిన జనసేన నేతలు
భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరుల హాజరు



2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ప్రజల మద్దతు కోసం 'ఓట్ చోరీ' వెబ్ సైట్

(మొదటి పేజి తరువాయి)

"వోట్ చోరీని బహిర్గతం చేయడం చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు. "దేశంలో జరుగుతున్న ఓట్ల దొంగతనాన్ని ఆపేందుకు ప్రారంభించిన ఈ ప్రచారానికి మనస్ఫూర్తిగా మద్దతివ్వండి. ఇది ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటం" అని ఆయన అన్నారు. స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితా అత్యంత ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు, పార్టీలు ఓటర్ల జాబితాను తనిఖీ చేసేందుకు వీలుగా ఈసీఐ పారదర్శకంగా వ్యవహరించి డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రచారానికి మద్దతుగా %జశీవ-ఎష్ట్రశీతీఱ.ఱఅ% వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా 9650003420 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఆయన కోరారు. గత 10 ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వాటికి సంబంధించిన వీడియో రికార్డింగ్‌లను అందించాలని ఆగస్టు 8న బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ ఈసీఐని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. అలా చేయడంలో విఫలమైతే, ఎన్నికల మోసాన్ని ఈసీఐ కప్పిపుచ్చినట్లే అవుతుందని, అది నేరంతో సమానమని ఆయన హెచ్చరించారు. అయితే, రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఎన్నికల సంఘం "ఆధారరహితమైనవి"గా కొట్టిపారేసింది. ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి కట్టుబడి ఉన్నామని ఈసీఐ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, రేపు సోమవారం నాడు పార్లమెంట్ కాంప్లెక్స్ నుంచి ఢిల్లీలోని ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ఇండియా కూటమి ఎంపీలతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించడానికి రాహుల్ గాంధీ సిద్ధమవుతున్నారు. ఈసీఐ అధికారులతో సమావేశం కోసం కూటమి నేతలు ఇప్పటికే సమయం కోరినట్లు సమాచారం. అదే రోజు రాత్రి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇండియా కూటమి ఎంపీలకు విందు ఇవ్వనున్నారు. బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఐక్యంగా పోరాడేందుకు విపక్షాలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నాయి.

# నీటి ముంపు ప్రాంతాల్లో సీఎం

**● హైదరాబాద్‌లో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం**

**● ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన**

హైదరాబాద్: **ఆగస్టు 11ప్రజావినికిడి:**



భాగ్యనగరంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దీనికి తోడు వాతావరణ శాఖ మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగి, హైదరాబాద్‌లోని నీటి ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అమీర్‌పేట్‌లోని గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. భారీ వర్షాల వల్ల రోడ్లపైకి చేరిన మురుగునీటిని, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వరద నీటితో తాము పడుతున్న కష్టాలను స్థానికులు ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న రేవంత్ రెడ్డి, వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ కమిషనర్‌ను, సిబ్బందిని ఆదేశించారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు, తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

# వీటిని ఎన్నికలు అనడానికే సిగ్గుగా ఉంది

**: జడ్పీటీసీ ఉప ఎన్నికలపై జగన్ స్పందన**

మంగళగిరి**ఆగస్టు 11ప్రజావినికిడి:**

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య విరుద్ధంగా, అరాచకంగా వ్యవహరిస్తున్నారని, కుట్రలు, దాడులు, అబద్ధాలతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ఎన్నికలను హైజాక్ చేసేందుకు చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ గూండాలు, కొందరు అధికారులు, పోలీసులు కలిసి ఈ కుట్రను అమలు చేస్తున్నారని విమర్శించారు.

చంద్రబాబు కుట్రపూరిత ప్రణాళికలను అమలు చేస్తున్నారని మండపడ్డారు. "ఉపఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచే పోలీసులు దౌర్జన్యాలు మొదలుపెట్టారు. గతంలో ఎలాంటి కేసులు లేని వారిపై కూడా బైండోవర్ కేసులు పెట్టి వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు" అని ఆరోపించారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న తమ పార్టీ నేతలే లక్ష్యంగా టీడీపీ గ్యాంగులు దాడులకు తెగబడుతున్నాయని జగన్ ఆరోపించారు. ఆగస్టు 6న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నేత వేల్పుల రామలింగారెడ్డిపై హత్యాయత్నం జరిగిందని, వారి కారును ధ్వంసం చేసి నిప్పంటించే ప్రయత్నం కూడా చేశారని తెలిపారు. ఈ దాడుల సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని విమర్శించారు. వైసీపీ తరపున పనిచేస్తే ఇలాంటి దాడులే ఎదురవుతాయని భయపెట్టడానికే ఈ దారుణాలకు పాల్పడ్డారని అన్నారు. దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా, బాధితులైన వేల్పుల రాముతో పాటు మరో 50 మందిపై ఆగస్టు 6న మధ్యాహ్నం 3:30 గంటలకు తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని జగన్ ఆరోపించారు. "ఆగస్టు 8న మా పార్టీ నేతను బెదిరించి, ప్రలోభపెట్టి ఫిర్యాదు తీసుకుని రాఘవరెడ్డి, గంగాధర్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి వంటి వారికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అదే రోజున పులివెందులలో వైసీపీకి ఓట్లు వేసే సుమారు 4,000 మంది ఓటర్లను ఇబ్బంది పెట్టేందుకు, పోలింగ్ బూత్‌లను గ్రామాలకు 2 నుంచి 4 కిలోమీటర్ల దూరానికి మార్చారు. బూత్ కబ్జా, రిగ్గింగ్‌కు ఆస్కారం కల్పించారు" అని ఆయన విమర్శించారు. పోలింగ్ రోజున మీడియా కవరేజీని నియంత్రించి, తమ దాడులు, దౌర్జన్యాలు బయటకు రాకుండా చూడాలని టీడీపీ ప్లాన్ చేస్తోందని జగన్ అన్నారు. "నిజం చెప్పాలంటే వీటిని ఎన్నికలు అనడానికే సిగ్గుగా ఉంది. అయినా నాకు దేవుడిపై, ప్రజలపై నమ్మకం ఉంది. అంతిమంగా ధర్మమే గెలుస్తుంది" అని జగన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# చిన్న పట్టణాలకూ ఐటీ...

తమ ప్రభుత్వ హయాంలో నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, సిద్దిపేటతో పాటు ఆదిలాబాద్‌లోనూ ఐటీ హబ్‌లను ప్రారంభించామని ఆయన గుర్తుచేశారు. చిన్న, మధ్య తరహా ఐటీ కంపెనీలకు ప్లగ్-అండ్-ప్లే సౌకర్యాలు కల్పించడం, స్టార్టప్ వాతావరణాన్ని ప్రోత్సహించడం, టాస్క్ కేంద్రాల ద్వారా నైపుణ్యాభివృద్ధి అందించడం తమ లక్ష్యమని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదిలాబాద్ ఐటీ టవర్‌ను రూ. 40 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేసింది. నిర్మాణ వ్యయం రూ. 58 కోట్లకు పెరిగినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేసి పనులను కొనసాగిస్తోంది. ఈ టవర్ పూర్తయితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు. సుమారు 68,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ జీ+4 భవనంలో 635 మంది ఉద్యోగులు పనిచేసేందుకు వీలుంటుంది. మూడు షిఫ్టుల్లో కలిపి దాదాపు 1,900 మందికి ఉపాధి లభించనుంది.

టైర్-2 నగరాల్లోని ఐటీ టవర్లలో పూర్తిస్థాయిలో కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించేలా చూసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంపెనీలను ఆకర్షించేందుకు మెరుగైన రోడ్లు, 24 గంటల విద్యుత్, ఫైబర్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఐటీ అభివృద్ధిని కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# టాప్ స్పీడ్ లో భారత్

(మొదటి పేజి తరువాయి)

దీనిని సాధించేందుకు తాము ఎంచుకున్నది ఆర్పిటి సూత్రం అని రి ఫార్మ్, పర్ఫాం, ట్రాన్స్‌ఫాం ఈ సంస్కరణల సా కార పరివర్తన స్ఫూర్తితోనే మనం ఇప్పుడు మూ డో నెంబరుకు చేరుకుంటున్నాయని తెలిపారు. భారత్ ఆర్థికంగా ఏ స్థానంలోకి చేరుకుందనేది తెలుసుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. గత 11 సంవత్సరాల క్రితం దేశం ఆర్థికంగా 10 వ స్థానంలో ఉంది. ఇప్పుడు ఐదు అగ్రదేశాల సరసన నిలిచింది. ఇటీవలే ఓ దేశాన్ని దాటేసి ఇప్పుడు మూడో అతి పెద్ద ఆర్థిక శక్తిగా మారుతున్నామని, ఇది స్తబ్ధతకు అచేతనకు అతీతంగా ఉత్తేజిత వేగవంత భరిత ప్రయాణం అని ప్రధాని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయన మన దేశ స్వదేశీ సత్తాను తెలియచేశారు. ఇటీవలి మన భారత సైనిక చర్య ఆపరేషన్ సిందూర్ మన అంతర్గత భారతీయత స్వయం శక్తిని ప్రపంచానికి చాటిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. భారతీయ సాంకేతికత , భారత్ తయారీ ప్రక్రియలు ఈ ఆపరేషన్ విజయవంతానికి దారితీశాయి. శత్రుదేశం పాకిస్థాన్ గంటల వ్యవధిలోనే మనతో కాళ్లబేరానికి వచ్చేలా చేశామని తెలిపారు. బెంగళూరులో మెట్రో రైలు ఫేజ్ 3 పనులకు ప్రధాని మోడీ ఆదివారం శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు అయిన సభలో ప్రధాని మాట్లాడారు. సిందూర్ దశలో మన సైనిక శక్తి భారతీయ స్వశక్తిని చాటుకుంది.

అప్పుడు ప్రపంచానికి భారతదేశపు సరికొత్త రూపం తెలిసివచ్చింది. పౌర ప్రాంతాలకు నష్టం వాటిల్లకుండా పాక్‌లోని మారుమూల ప్రాంతాలకు చొచ్చుకుని వెళ్లి నిమిషాల వ్యవధిలోనే అక్కడి ఉగ్ర స్థావరాలను దెబ్బతీసి రాగల్గడం వెనుక మన దేశ టెక్ , ఉత్పత్తి సామర్థం దాగి ఉందని కితాబు ఇచ్చారు. ఉగ్ర శత్రువును పసిగట్టడం, నిర్దిష్టరీతిలో దాడికి దిగడం , క్షణాల వ్యవధిలో టార్గెట్లను ఎంచుకుని దాడులు విజయవంతం చేసుకుని తిరిగి రావడం మన భారతీయ సాంకేతికత విజయం. మన మేకిన్ ఇండియా ప్రత్యేకత అంతా గుర్తించే విధంగా ఆపరేషన్ సిందూర్ సాగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బెంగళూరులో యువత ఐటి ప్రతిభ కీలకం అయింది. బెంగళూరు, ఇక్కడి యువ సాంకేతికత ఆపరేషన్ సిందూర్ సక్సెస్ వెనుక తమ కీలక పాత్రతో ఉందన్నారు. ప్రపంచంలోనే బెంగళూరు అత్యంత పెద్ద నగరాల వరుసలో ఉంది. భారతదేశం కేవలం ప్రపంచస్థాయిలో ఇతరుల పోటీని ఎదుర్కోవడమే కాదు, నాయకత్వం వహించే స్థితికి చేరుకోవల్సి ఉందని ప్రధాని చెప్పారు. మన నగరాలు, స్మార్ట్, ఫాస్ట్, సమర్థవంతం అయితేనే మన దేశం మరింతగా ముందుకు వెళ్లుతుందని ఆయన మెట్రో రైలు మూడో దశ నిర్మాణ ఆరంభ నేపథ్యంలో తెలిపారు. బెంగళూరులో ట్రాఫిక్ రద్దీ నివారణకు తలపెట్టిన మెట్రో ఎల్లో లైన్ మార్గాన్ని ప్రధాని మోడీ ఆదివారం పచ్చజెండాలో ఆరంభించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో ప్రజల సమస్య పరిష్కారానికి ఈ మార్గం ఉపయోగపడుతుంది. ఈ మార్గం కోసం బెంగళూరు జనం చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఇక్కడి ఆర్వి రోడ్ నుంచి ఎలక్ట్రానిక్ సిటి మెట్రో స్టేషన్ వరకూ రైలులో ప్రయాణించారు. తన వద్దకు వచ్చిన ప్రయాణికులతో మాట్లాడారు. విద్యార్థులు, ఐటి ఉద్యోగుల సాధకబాధకాలు తెలుసుకున్నారు. దాదాపు రూ 8వేల కోట్లతో నిర్మించిన ఈ ఎల్లోలైన్‌లో భాగంగా 16 స్టేషన్లు ఉన్నాయి. ఈ మార్గంతో ఇక బెంగళూరులో మెట్రో రైలు మార్గం 96 కిలోమీటర్లుపైగా విస్తరించుకుంది. బెంగళూరు పర్యటనలో భాగంగా ఇక్కడ మూడు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించారు. బెంగళూరు బెల్గావ్ వందే భారత్, శ్రీ మాత వైష్ణవీ దేవి కత్రా అమృత్‌సర్ వందేభారత్, అజ్ని (నాగ్‌పూర్) పుణే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇప్పుడు పట్టాలపైకి చేరాయి. ప్రధాని పచ్చజెండాతో రాకపోకలు ఆరంభం అయ్యాయి. కార్యక్రమంలో కర్నాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జపాన్‌లో లాగే నాకూ రిటైర్మెంట్ ఉండదు: మల్లారెడ్డి

తన రాజకీయ భవిష్యత్తుపై కొనసాగుతున్న ఊహాగానాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి ఒక్క ప్రకటనతో తెరదించారు. రాజకీయాల నుంచి తాను తప్పుకోవడం లేదని, చివరి వరకు క్రియాశీల రాజకీయాల్లోనే కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. "జపాన్‌లో ప్రజలకు ఏ విధంగా అయితే రిటైర్మెంట్ ఉండదో, నాకు కూడా రాజకీయాల్లో రిటైర్మెంట్ లేదు" అంటూ ఆయన ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తనకు ఇప్పుడు 73 ఏళ్లని, ఇంక రాజకీయమే వద్దనుకుంటున్నానని మల్లారెడ్డి నిన్న వ్యాఖ్యానించాడం చర్చనీయాంశంగా మారింది. ముమ్మందు పూర్తిస్థాయిలో తన విద్యా సంస్థల విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తానని అన్నారు. అయితే ఇవాళ ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. తాజాగా ఓ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఎప్పుడూ చెప్పలేదని ఆయన తెలిపారు. "నేను నా విద్యాసంస్థలను దేశవ్యాప్తంగా విస్తరిస్తానని చెప్పాను. అంతేకానీ, రాజకీయాలను వదిలేస్తానని అనలేదు. నా మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు" అని ఆయన వివరించారు. తన వ్యాపార ప్రణాళికలను రాజకీయాలకు ముడిపెట్టవద్దని ఆయన సూచించారు.

అదే సమయంలో, పార్టీ మార్పుపై వస్తున్న వదంతులను కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. తాను బీజేపీ లేదా టీడీపీలోకి వెళ్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని తేల్చిచెప్పారు. "నేను బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు. ఇదే పార్టీలో కొనసాగుతాను" అని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రకటనతో తన రాజకీయ ప్రస్థానంపై నెలకొన్న అన్ని అనుమానాలకు మల్లారెడ్డి ముగింపు పలికినట్లయింది.

# జనసేన కార్యాలయంలో తెలంగాణ మంత్రులు

**వివాహ కార్యక్రమం కోసం మంగళగిరి వచ్చిన తెలంగాణ మంత్రులు**

**భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరుల హాజరు**

మంగళగిరి**ఆగస్టు 11ప్రజావినికిడి:**



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావరణానికి అద్దం పట్టే ఆసక్తికర పరిణామం ఆదివారం మంగళగిరిలో చోటుచేసుకుంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు ప్రత్యేక హెలికాప్టర్‌లో మంగళగిరి వచ్చారు. వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ నేరుగా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయింది. ఆదివారం ఉదయం జరిగిన ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి ఉన్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తరఫున శాసనమండలిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పి. హరిప్రసాద్, ఇతర జనసేన నాయకులు తెలంగాణ మంత్రులకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారంతా మంగళగిరిలో ఏర్పాటు చేసిన ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం ముగిసిన తర్వాత తెలంగాణ మంత్రులు తిరుగు ప్రయాణమయ్యేందుకు తిరిగి జనసేన కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్నారు. తిరుగు ప్రయాణంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా వారితో కలిశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా పంపిన, తెలుగు సంస్కృతికి ప్రతీకలైన కొండపల్లి బొమ్మల జ్ఞాపికలను తెలంగాణ మంత్రులకు బహూకరించి జనసేన నాయకులు వీడ్కోలు పలికారు.

# వానలే.. వానలు

(మొదటి పేజి తరువాయి)

ఎండతో కూడిన వాతావరణం ఉండగా, సాయంత్రం, రాత్రి సమయాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. శనివారం రాత్రి అత్యధికంగా హైదరాబాద్‌లో అంబర్‌పేటలో 11 సెంటిమీటర్లు, హిమాయత్‌నగర్‌లో 10 సెంటిమీటర్ల వర్షపాతంకురిసిందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. కాగా, సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో అక్కడక్క భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు 14, 15 తేదీలలో పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలతో పాటు 15 జిల్లాలకు ఆరెంజ్, 16, 17వ తేదీల్లో అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా ఆదివారం రాత్రి 8.30 గంటల వరకు హైదరాబాద్‌లోని అంబర్ పేటలో 105.2 మిల్లీమీటర్లు, హిమాయత్‌నగర్‌లో 98 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు అధికారులు వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లో అత్యవసరమైతేనే బయటకు రావాలని జిహెచ్ఎంసి అధికారులు పేర్కొన్నారు.

# బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**ఆగస్టు 11ప్రజావినికిడి:**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరారు. ఆదివారం నాడు హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు బాలరాజుకు కాషాయ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గువ్వలతో పాటు ఆయన అనుచరులు, నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కూడా బీజేపీ సభ్యత్వం స్వీకరించారు. కొన్ని రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినప్పటి నుంచి గువ్వల బాలరాజు ఏ పార్టీలో చేరతారనే దానిపై తీవ్రమైన చర్చ నడిచింది. గతంలో తనపై దాడి జరిగినప్పుడు పార్టీ నాయకత్వం అండగా నిలవలేదని, తనకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆయన బీఆర్ఎస్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయన పార్టీని వీడగా, తాజాగా బీజేపీలో చేరడంతో ఊహాగానాలకు తెరపడింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణ చూసి గువ్వల బాలరాజు పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఆయన సేవలను పూర్తిగా వినియోగించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో పాటు ఇతర సీనియర్ నాయకులు పాల్గొని గువ్వల బాలరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

# 15 నుంచి ఫాస్టాగ్ వార్షిక పాస్

(మొదటి పేజి తరువాయి)

కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణి జ్యే తర వాహనాలకు మాత్రమే ఈ సౌకర్యం వర్తిస్తుంది. ఈ పాస్‌ను కొ నుగోలు చేయాలంటే వాహనానికి ఇ ప్పటికే ఫాస్టాగ్ యాక్టివ్‌గా ఉండాలి. 'రాజ్‌మార్గ్ యాత్ర' యాప్ లేదా ఎన్‌హెచ్ఏఐ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే, ఈ పాస్ కేవలం ఎన్‌హెచ్ ఏఐ, కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై మాత్రమే చెల్లుబాటు అవుతుందని అధికారులు స్పష్ట పర్చారు. ముంబై-పుణె ఎక్స్‌ప్రెస్‌వే, సమృద్ధి మహామార్గ్, అటల్ సేతు వంటి రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని రహదారులపై ఈ పాస్ పనిచేయదు. అటువంటి మార్గాలలో ప్రయాణించేటప్పుడు ఫాస్టాగ్ వ్యాలెట్ నుంచి యథావిధిగా టోల్ రుసుము కట్ అవుతుంది. ఒక వాహనంపై తీసుకున్న పాస్‌ను మరో వాహనానికి బదిలీ చేయడానికి వీలుండదు. అలాగే, 200 ట్రిప్పులు లేదా ఏడాది గడువు ముగిసిన తర్వాత పాస్ గడువు ముగు స్తుంది. వినియోగదారులు కావాలనుకుంటే మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పాస్‌కు ఆటో -రెన్యూవల్ సౌకర్యం ఉండదు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 11 ఆగస్టు 2025

# ఘనంగా తీజ్ పండుగ



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** బంజారా,లంబాడి, సుగాలి సమాజాలకు ప్రత్యేకమైన తీజ్ (హర్యాలీ తీజ్) పండుగను హబ్సిగూడ గాంధీ గిరిజన కాలనీ తీజ్ ఉత్సవ కమిటీ వారు ఘనంగా నిర్వహించారు.ప్రకృతి ఆరాధకులు అయిన బంజారా సమాజం ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో సప్త మాతృకల ప్రత్యేక పూజలు నిర్వహించి. శ్రావణమాసం ప్రారంభంలో తీజ్ ఉత్సవాలను జరుపుకుంటుంది.ఈ ఉత్సవంలో పెళ్ళికాని అమ్మాయిలు తొమ్మిది రోజుల పాటు నియమనిష్టలతో తీజ్ పూజలు నిర్వహించి చివరి దినం నదిలో లేదా చెరువుల నిమజ్జనం చేస్తారు. ఇప్పుడు ఈ పండుగ తాండలల్లో మాత్రమే కాకుండా గ్రామాలు పట్టణాల్లోనూ విస్తరిస్తూ వస్తుంది.ఈ సంవత్సరం హబ్సి గూడ గాంధీ గిరిజన కాలనీ తీజ్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు బీసీ విద్యార్థి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగపుత్ర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మాలు నాయక్,లింగ నాయక్,గణేష్ నాయక్,రమేష్ నాయక్,చాట్ రవి నాయక్,రఘు,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మన్సూరాబాద్ డివిజన్ లో పర్యటించి న ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**ఆదివారం రోజు మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ప్రియదర్శిని కాలనీవాసుల కోరిక మేరకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా అట్టి కాలనీ నందు ఉన్న అపార్ట్మెంట్ అదేవిధంగా ఇండిపెండెంట్ ఇండ్ల వారి మధ్య గత కొన్ని రోజులుగా మనస్పర్థలు రావడం జరుగుతుంది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, అందరూ కలిసికట్టుగా ఒకే తాటిపై ఉండి మీ యొక్క కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు.మీరందరు కలిసికట్టుగా ఉంటే మీ యొక్క కాలనీ అభివృద్ధి కోసం మేము కూడా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,మల్లీశ్వరి రెడ్డి,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,అనిల్ కుమార్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# హైడ్రా సిబ్బంది తో కార్పొరేటర్ లచ్చి రెడ్డి వర్షపునీరు మళ్లింపు చర్యలు..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** రాత్రి కురిసిన భారీ వర్షానికి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మహాలక్ష్మి కాలనీలో వర్షపు నీరు రోడ్లపై అలాగే ఇళ్లల్లోకి వచ్చాయని కాలనీవాసులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి సమాచారం ఇవ్వడంతో స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత హైడ్రా సిబ్బందితో వర్షపు నీరుపోయే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో హైడ్రా సూపర్వైజర్ సతీష్,కాలనీ అధ్యక్షులు యాదయ్య,రాజు,హరి పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు,సీనియర్ నాయకులు శంకరయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్,కాలనీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# జైపూరి కాలనీ ముఖ్య కూడలి రోడ్డు సమస్య ఎప్పుడూ పరిష్కారం..

## జైపూరి కాలనీ అధ్యక్షుడు శ్యామల యాదగిరి..





**ప్రజావినికిడి,(నాగోల్):**
జైపూరి కాలనీ చౌరస్తా రాత్రి కొట్టిన భారీ వర్షం ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుంది అని కావున సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని జైపూరి కాలనీ అధ్యక్షులు శ్యామలయాదగిరిఆవేదన వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ,ఈ ప్రాంతంలోరాత్రి వేళలో చాలా ప్రమాదకరంగా ఉన్నది భారీ వర్షానికి వెంకటేశ్వర వైన్స్ దగ్గర చాలా ప్రమాదకరంగా ఉన్నది.వర్షం పడితే వైన్స్ ముందర నదిల ప్రవహిస్తున్న వర్షపు నీరు తో ప్రజల రాకపోకులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని అదేవిధంగా రోడ్డు గుంతలతో అస్తవ్యస్తంగా తయారయ్యిందని అందువలన త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరించాలని జైపూరి కాలనీ అధ్యక్షుడు శ్యామల యాదగిరి అదే విధంగా కాలనీవాసులు అధికారులను ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

# కుంట్లూరు ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం..

## ఆర్యవైశ్యులు రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందాలి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఆగస్ట్10,**
వాసవి కన్యకాపరమేశ్వరి కుంట్లూరు ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను రాష్ట్ర నాయకులు ప్రమాణ స్వీకారాన్ని చేయించారు.ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘ రాష్ట్ర నాయకులు చింతల రవి గుప్తా,రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘ నాయకులు సురేష్ గుప్తా,వెంకటేష్ గుప్తా నాయకులు పాల్గొన్నారు. కుంట్లూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మధుసూదన్ గుప్తాను ఎన్నుకొని వారిచే ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు మాట్లాడుతూ, ఆర్యవైశ్యులు సామాజికంగా రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. కుంట్లూరులో ఆర్యవైశ్య భవన ఏర్పాటుకు ప్రభుత్వం తోడ్పాటును అందించాలన్నారు.కొత్తగా ఎన్నికైన కార్యవర్గానికి రాష్ట్ర నాయకులు చింతల రవి గుప్త అభినందనలు తెలిపారు.సంఘ అభివృద్ధికి ఆర్యవైశ్య సమాజిక వర్గానికి పలు సేవలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాలస్వామి, కోశాధికారి రాజు యువజన సంఘం నాయకులు సిద్ధంశెట్టి సాయి చందు,బెల్ద శ్రీధర్,రమేష్ మహిళా నాయకులు విజయలక్ష్మి మానస,నవ్య తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరి నగర్ కాలనీ నూతన అధ్యక్షులుగా చెన్నగొని శంకర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక..





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఆగస్ట్10,**
హయత్ నగర్ లోని మహేశ్వరి నగర్ కాలనీ నూతన అధ్యక్షులుగా చెన్నగొని శంకర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తన ఎన్నికకు సహకరించిన కాలనీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కాలనీ అభివృద్ధి కొరకు పాటు పడుతానని కాలనీలో ఉన్న రోడ్,విద్యుత్,డ్రైనేజీ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో ఉన్న రోడ్లు, కరెంటు,కాలనిలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.త్వరలో రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం మరియు వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు యువజన విభాగం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా గణపాటి ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా తందర్ పల్లి యాదయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి కొంగరి కిషోర్,కోశాధికారి సిద్ధం శెట్టి కుమార్ స్వామి,సహాయ కార్యదర్శి బండ ఆంజనేయులు,కోఆర్డినేటర్ విజయారెడ్డి,ఈసీ మెంబర్ పన్నం నరేందర్ రెడ్డి,యూత్ విభాగం రాజేష్,ఆఫ్రోజ్,సాయి నాధ్,సాయి చందర్,ఆభిద్, పవన్,అనిల్, చంద్ర, ఉదయ్ తదితరులు ఎన్నికయ్యారు.

# రెడీ టు సర్వ్ ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమం

## అనాధలకు అండగా నిలుస్తున్న ఓల్డేజ్ హెూమ్

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఆగస్ట్10,**
ప్రతి ఆదివారం రోజున 300 మంది పేదలకు అన్నదానం చేసే కార్యక్రమమును నిర్వహిస్తున్న రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ వారు ఆదివారం నాడు గోపి మాధవ రెడ్డి జన్మదినం ను పురస్కరించుకుని హైదరాబాద్ లోని నీలోఫర్ హాస్పిటల్ వద్ద 300 మందికి పైగా పేదలకు అన్నదానము చేశారు.రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ వారు వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ పౌండేషన్ ద్వారా రోగులు,పేదల ఆకలి తీరుస్తూ అవసరమైన వారికి ఆక్సీజన్ మిషన్లు, బెడ్లు,వీల్ చైర్స్ వెసులుబాటును అందిస్తున్నారు.ఓల్డేజ్ హెూమ్ లోని వృద్ధులకు ప్రభుత్వ ఆస్పత్రిల సహకారం తో నెలకు ఒక్కసారి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు తరచూ బీపీ,షుగర్ పరీక్షలు



చేయిస్తు ఆసరాగా నిలుస్తున్నారు.దీంతోపాటు అవసరమైన వారికి ఆక్సీజన్ కాన్సంట్రే టర్స్,వీల్ చైర్స్,ఐసీయు బెడ్స్, వాకర్స్ ఉచితంగా ఇస్తున్నారు.అవసరం తీరిన తర్వాత వాటిని తిరిగి ఫౌండే షన్ కు అప్పగించాల్సి ఉంటుంది. వెసులుబాటు ఉన్న వారు ఫౌండేషన్ కు డోనేషన్ ఇవ్వవచ్చని నిర్వహకులు పెద్ది శంకర్ తెలిపారు.నర్సింగ్ కేర్, కేర్ టేకర్,వాటి ద్వారా వచ్చే డబ్బు..దాతల విరాళాలతో ఓల్టేజీ హెూం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ప్రస్తుతం ఓల్డేజ్ హెూమ్ లో 26 మంది ఉన్నారని నెలకు సుమారు లక్ష యాభై వేల రూపాయల వరకు ఖర్చు అవుతోందని ప్రస్తుతం ఉన్న ఇల్లు సరి పోవడం లేదని వివరించారు.సేవలను మరింత విస్తరించేందుకు దాతల సహాయం కోసంఎదురు చూస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం సహకారం అందిస్తే మరింత మందికి తోడ్పాటు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి గోపి రెడ్డి,శ్రీదేవి,విజయ భాస్కర్,ప్రకాష్,బీబీ నాయుడు, లక్ష్మణ్,గణేష్,చంద్ర శేఖర్,సైదులు,బాలకృష్ణ,రాహుల్ లోకో భరత్ తదితరులు పాల్గొన్నారు.

# అస్మిత ఉమెన్స్ తైక్వాండో విజయవంతం..



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**
హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఖేలో ఇండియా,అస్మిత ఉమెన్స్ తైక్వాండో లీగ్-2025 ను తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు, సుమారుగా 300 మంది ఉమెన్స్ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆకుల శ్రీవాణి,సరూర్ నగర్ కార్పొరేటర్ విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. విజయం సాధించిన వారికి బహుమతులు, మెడల్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు గుర్రం కృష్ణ, కార్యనిర్వహక సెక్రెటరీ సరబ్ సంతోషి, జనరల్ సెక్రెటరీ మీర్ వహజ్ హలీ ఖాన్, కోశాధికారి మారుతి వరప్రసాద్,టెక్నికల్ కమిటి చైర్మన్ నరసింహ,ఎడ్యుకేషన్ కమిటి చైర్మన్ సోమ విజయ్ కుమార్,రవి కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి,ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీవర్ధన్ రెడ్డి..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**హైదరాబాద్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు ఎంపీ డాక్టర్ కే.లక్ష్మణ్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి,రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా శ్రీ తిరుమల తిరుపతి శ్రీవారి ప్రసాదన్ని శ్రీవర్ధన్ రెడ్డి వారికి అందించారు. అనంతరం రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లలో బిజెపి సత్తా చాటే విధంగా కార్యకర్తలను సిద్ధం చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సూచించడం జరిగిందని శ్రీ వర్ధన్ రెడ్డి తెలిపారు.

## ఆంజనేయులు గౌడ్ ను పరామర్శించిన కాటసుధా శ్రీనివాస్ గౌడ్..



**ప్రజావినికిడి, (పటాన్చెరు):** పటాన్‌చెరు నియోజకవర్గంలోని లక్దారం గ్రామానికి చెందిన ఆంజనేయులు గౌడ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గుర్రై, ప్రస్తుతం పెనేషియా మెరీడియన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాటసుధా శ్రీనివాస్ గౌడ్ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆంజనేయులు గౌడ్ త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## బాలింతను భుజాలపై మోసుకెళ్లిన అంబులెన్స్ సిబ్బంది





**సంగారెడ్డి ప్రజావినికిడి:**
ఏళ్లు గడిచిన తప్పని కాలి నడక ప్రయాణం.. కాలి నడకకు వెళ్లేందుకు గగణంగా మారుమూల తండాల్లో జీవనం కొనసాగిస్తున్నారు. 75ఏళ్ల స్వాతంత్రంలో అభివృద్ధి మట్టి రహదారినేనని చెప్పవచ్చు. దేశంలో తెలంగాణ రాష్టం అభివృద్ధిలోనెంబర్ వన్ గా ఉందని గొప్పలు చెప్పుకుంటున్నా అంబులెన్స్ వెళ్లని దుస్థితి. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం శాంతినగర్ తండా పరిధిలోని మున్యా నాయక్ తండాకు రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు అవస్థలు పడుతున్నారు. రోడ్డు లేని తండా.. ఆపై వర్షం.. బాలింతను అంబులెన్స్ వరకు వీపుపై ఈఎంటి మోసిన దీనస్థితి ఇది. మున్యానాయక్ తండాకు చెందిన కౌశిబాయి ప్రసవానికి ఆదివారం 108కు కాల్ చేయగా అంబులెన్స్ వచ్చింది.
కాని సదరు గర్భిణి తండాకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అంబులెన్స్ ఆగిపోయింది. దీంతో 108 అంబులెన్స్ ఈఎంటి సంగిశెట్టి గర్భిణి ఇంటి వద్దకు వెళ్లే సరికి ఆమె పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. బాలింతను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో రెండు కిలోమీటర్ల దూరంలో అంబులెన్స్ వద్దకు ఈఎంటీ తన వీపుపై మోసుకెళ్లాడు. కాగా ఈవిషయం నియోజకవర్గంతోపాటు పలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడంతో పలువురు మనస్సులను కలిచివేసింది. కాగా సంగిశెట్టి తన విధులను నిర్వహిస్తున్న తీరుతోపాటు మావనత దృక్పథంలో తన భూజాలపై మోసుకెళ్లడంపై పలువురు అభినందించారు. ఇప్పటికైనా మున్యానాయక్ తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్

**జగిత్యాల :** కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పాతగూడూర్, సూరారం గ్రామాల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు పార్టీ జెండా ఆవిష్కరించి, గ్రామ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ మోసపూరితమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలంతా సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లే వెంకటేష్ యాదవ్, రామడుగు రాజేష్, పడిదం నారాయణ, ఉప్పు రాజయ్య, ఉప్కమల్ల పరంధాములు, మారం జలంధర్ రెడ్డి, గాజుల మల్లేశం, మెరుగు జానీ, గాదం భాస్కర్, మేకల రాజేశం, చింతల తిరుపతి, ముక్తి చందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాస్య నటుల సేవలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి..

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నమోదు కొరకు నాట్య నీరాజనం ప్రముఖ హాస్య నటుడు పద్మశ్రీ రేలంగి అదేవిధంగా పద్మనాభం జయంతి పురస్కరించుకుని తెలంగాణ సరస్వత పరిషత్తు బొగ్గులకుంట లోజరిగిన కళా నిలయం కళా సంస్కృతిక సేవా సంస్థ హోత్సోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.
ఈ కార్యక్రమంలో భాగంగా 1990 లో ఆక్టింగ్ చేసిన వాళ్ళకి అలాగే డాన్స్ స్టూడెంట్స్ అలాగే టీచర్స్ కి అవార్డ్ ప్రదానం చేశారు.
అలాగే రేలంగి ఎక్సెన్స్అవార్డ్ నీ సందీప్ కి పద్మనాభం ఎక్సెన్స్ అవార్డ్ నీ సాయి రామ్ కి ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేశారు.

## కాచారం గ్రామంకి

# రోడ్డు మోక్షం ఎన్నడో..?

### గోతుల మయంగా మారి,రోడ్డుపై పారూతున్న మురుగు నీరు

### -పట్టించుకోని గ్రామ కార్యదర్శి,స్పెషల్ ఆఫీసర్లు..



**ప్రజావినికిడి,(శంషాబాద్):**మండల పరిధిలోని ఆ గ్రామం పొల్ట్రీ రంగానికి పెట్టింది పేరు కానీ అభివృద్ధికి నోచుకోని ఆ గ్రామ రహదారి, రోజు కొన్ని వందల వాహనాలు, అదేవిధంగా షాద్ నగర్ కొత్తూరు పాలమాకుల తదితర ప్రాంతాల నుంచి ఈ రోడ్డు మీదుగా వందల మంది విద్యార్థులు గ్రామానికి కూత వేటు దూరంలో ఉన్న వరదమాన్ ఇంజనీరింగ్ కళాశాలకు అదేవిధంగా మొయినాబాద్ ప్రాంతాలకు ఈ రోడ్డును వినియోగిస్తూ ఉంటారు.ఈ రోడ్డు గుండా ప్రయాణించే ప్రయాణికులు నరకయాతనగా మారిన రోడ్డు,ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తే వాహనాలు మెకానిక్ షెడ్ కి పరిమితం అయ్యేలా తయారైన రోడ్డు.ఇకనైనా ఈ రోడ్డును మరమ్మత్తులు చేయాల్సిందిగా గ్రామ కార్యదర్శి,స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేయవలసిందిగా గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నారు.



## బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం :కరణం ప్రహ్లాద్ రావు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బునేటి





**ప్రజావినికిడి,(పరిగి):**మహాసంపర్క్ అభియాన్ లో భాగంగా ఆదివారం రోజు పరిగి నియోజకవర్గంలోని కుల్కచర్ల మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి భారత ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని,చేపట్టిన అభివృద్ధిపనులు,సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన.అలాగే రాష్ట్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు,నెరవేర్చని హామీలపై ప్రజలకు వివరించటం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద్ రావు , బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బునేటి మాట్లాడుతూ,సుమారుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వేసినట్లు కాంగ్రెస్ పార్టీ యొక్క విధానం ఉందని అన్నారు. కాంగ్రెస్ అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడంలో తెలంగాణ కాంగ్రెస్ దేశంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందని అన్నారు.మహిళలకు 2500 ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేశారని,ఆసరా పింఛన్లు పెంచుతామని వృద్ధులను మోసం చేశారని,రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని ఈ రకంగా ప్రతి దాంట్లో 420 హామీలు ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రజలను అడుగడుగునా మోసం చేస్తూ నేడు తన యొక్క కాలక్షేపాన్ని గడుపుతున్న కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకెళ్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి ఆంజిలయ్య,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గిరిగంటి కేశవులు,అసెంబ్లీ కన్వీనర్ నరసింహ,బిజెపి చౌడపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,సీనియర్ నాయకులు సందని బిచ్చయ్య,బందయ్యా,బీజేపీ ప్రధాన కార్యదర్శులు చెంచు హనుమంతు,పోమాల నరేష్,పెరుమల వెంకటేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు కె.మహేష్, బీజేపీ ఉపాధ్యాక్షులు కొండా అంజి, బీజేపీ నాయకులు రాజశేఖర్, గాదె మల్లేష్, శ్రీశైలం, శివకుమార్,సంతోష్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## బొగత వద్ద పర్యాటకుల సందడి

ములుగు జిల్లాలోని వాజేడు మండలం చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొత్త కళను సంతరించుకుంది. ‘తెలంగాణ మినీ నయాగరా‘గా పేరుగాంచిన ఈ జలపాతం దట్టమైన అడవుల మధ్య కొండకోనల నుంచి ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న జలధారాలతో పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఈ జలకళను చూసేందుకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. జలపాతం వద్ద ఉన్న ఈత కొలనులో పర్యాటకులు చిన్న పెద్ద తేడా లేకుండా జలకాలాడుతూ బోగత అందాలను తమ కెమెరాలు బంధిస్తూ ఫోటోలు దిగుతూ ఆనందంగా గడిపారు. అటవీ అధికారులు జలపాతం వద్ద పర్యాటకులు నూతన ప్రాంతానికి వెళ్లకుండా పర్యవేక్షిస్తున్నారు.



# వరుణుడి కరుణ కోసం "కప్పతల్లి" ఆట





**జగిత్యాల ఆగస్టు 10 ప్రజావినికిడి:**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని అంబారిపేట గ్రామంలో వర్షాలు కురవాలని గ్రామస్తులంతా కప్పతల్లి ఆట ఆడారు. గ్రామ దేవత పోచమ్మ కు, మహాలక్ష్మి, భూలక్ష్మి దేవతలకు, ఆంజనేయ స్వామికి జలాభిషేకం చేసి కప్ప(మండోదరి దేవత)ను పసుపు, కుంకుమ లతో పూజించి ఒక నూతన వస్త్రం లో పెట్టి, రోకలి(కర్ర) మధ్యలో కట్టి డప్పు చప్పులతో కప్పకు ఇంటింటికి నీళ్లు పోస్తూ జలాభిషేకంతో ఊరేగించారు. గ్రామంలోని యువకులు, మహిళలు, రైతులు,చిన్నపిల్లలతో సహ గ్రామస్తులంతా వానొస్తుంది.... వానొస్తుంది... అంటూ ఒకరిపై ఒకరు నీళ్ళు పోసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం వర్షాలు కురవాలని వరుణ దేవున్ని వేడుకుంటూ గ్రామ శివారులోని భీమన్న దేవుని గుట్ట వద్ద మొక్కులు చెల్లించి, వరద పాశం ( నైవేద్యం) సమర్పించి కప్పను వదిలారు. కాగా ఆదివారం సాయంత్రం భారీగా వర్షం కురడంతో, వరుణ దేవుడు కరుణించాడని గ్రామస్తులంతా ఆనందోత్సాహాల్లో మునిగి తేలడం విశేషం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలుక రాజు యాదవ్, జాడి రాజేశం, గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు అల్లంల రాయమల్లు, రైతులు అల్లే శ్రీను, ఎలుక శంకరయ్య, తనుగుల సత్యనారాయణ గౌడ్, ఎలుక అంజయ్య, బొమ్మగాని రమేష్ గౌడ్, ఎలుక నర్సయ్య, అల్లంల రాజయ్య, దూట భానయ్య, ఎలుక రామయ్య, బోరకుంట కనుకయ్య, కోమటిపెల్లి అఖిల్, వంగపెల్లి రాజేశం, బోరకుంట అశోక్, వంగపెల్లి సత్తయ్య, దూట తిరుపతి, అల్లంల సంజీవ్, జువ్వ లక్ష్మణ్, జెట్టి రాజయ్య లతోపాటు గ్రామ రైతులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ యువత అధ్యక్షుని జన్మదిన వేడుకలు: పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సంగారెడ్డి ఆగస్టు 10 ప్రజావినికిడి:**నారాయణఖేడ్ మండలం బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి,ఆధ్వర్యంలో నిర్వహించి, శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ర్యాకల గోపాల్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు సాయ గౌడ్, శంకర్ నాయక్, దస్తగిరి, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి




**.సంగారెడ్డి ఆగస్టు 10 ప్రజావినికిడి:**నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన రాజు నూతనంగా ఏర్పాటు చేసిన రైస్ మిల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై వారికి శు భాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి లి వారితోపాటు మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు సెట్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీలు సాయి రెడ్డి, రమేష్, ఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్, మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్, మాజీ ఎంపీటీసీ దత్తు, నాయకులు సుభాష్, కోణం అంజయ్య, తదితరులు ఉన్నారు.

## గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ కు సన్మానం



**కోరుట్ల ఆగస్టు 10 ప్రజావినికిడి:**కోరుట్ల గణేశ నవదుర్గ మండలి నూతన అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు కటుకం గణేష్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం రోజున ఘనంగా సన్మానించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కటుకం గణేష్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కటుకం గణేష్ ముమ్మందు మరెన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, వెంకటేశ్వర దేవాలయం చైర్మన్ యతిరాజం నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జింధం లక్ష్మీనారాయణ, పుప్పాల ప్రభాకర్, కటుకం దివాకర్, దశరథం, ఎంబేరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న నిందితుడి అరెస్ట్ రిమాండ్




తిప్పర్తి **ఆగస్టు 10 ప్రజావినికిడి::**
తిప్పర్తి మండల పరిధిలోని గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం రావడంతో అరెస్టు చేసిన సంఘటన చోటుచేసుకుంది. తిప్పర్తి ఎస్ఐ వి శంకర్ తెలిపినవివరాల ప్రకారం శనివారం 1.00 గంటల సమయంలో మేడిశెట్టి పరశు రాములు (29) కేశరాజుపల్లి, తిప్పర్తి మండలం), మహమ్మద్ షఫీ ( నల్గొండ) గంజాయి వ్యాపారం చేస్తున్నారని నమ్మదగిన సమాచారం అందింది. ఎస్.ఐ. శంకర్ వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, వారి ఆదేశాల మేరకు సిబ్బంది, క్లూస్ టీమ్, పంచుల సమక్షంలో అనిశెట్టి దుప్పలపల్లి గ్రామ శివారులోని ప్రాంతంలో సోదా నిర్వహించారు.సోదాలో మేడిశెట్టి పరశురాములు పట్టుబడగా, అతని వద్ద 2 కిలోల గంజాయి (అంచనా విలువ రూ.50,000/-) స్వాధీనం చేసుకున్నారు. మహమ్మద్ షఫీ పరారీలో ఉన్నాడు.ప్రాథమిక విచారణలో, వీరు హైదరాబాద్ దూల్‌పేట్ నుండి గంజాయి తెచ్చి, చిన్న ప్యాకెట్లలో విక్రయిస్తున్నట్లు తేలింది. స్వాధీనం చేసిన గంజాయిని పంచుల సంతకాలతో సీజ్ చేసి, ఆధారాలుగా నమోదు చేశారు. కేసుసెక్షన్ల కింద నమోదు చేసి, అరెస్టయిన నిందితుడిని రిమాండ్‌కు పంపగా, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చేస్తున్నట్లు తిప్పర్తి ఎస్ఐ శంకర్ తెలిపారు. త్వరలో నిందితుడిని పట్టుకుంటామని అన్నారు.

# మనూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు నూతన రోడ్డు వెయాలి

### సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ -రోడ్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

### ప్రభుత్వాలు మారినా ప్రజా సమస్యలు మారట్లేదు - ప్రజా సమస్యలు మార్చే శక్తి పాలకులకు ప్రభుత్వానికి లేదా?.





**.సంగారెడ్డిఆగస్టు 10 ప్రజావినికిడి:**
నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూరు మండల లోని వివిధ గ్రామాల్లో సమస్యలపై ధజమెత్తిన సిపిఎం నాయకులు సమస్యలు పరిష్కరం చేయకుంటే ప్రభుత్వాన్ని మార్చేస్తాం అంటున్న ప్రజలు,సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ బాట సందర్భంగా ఏల్గోయి అతిమేల ,ఎంజి ఒక్కరెణి ,గ్రామాల రోడ్ల పై సిపిఎం ఆధ్వర్యంలో నాట్లు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న వాళ్ళ ఏజెండా మారడం లేదని అన్నారు పాలకులు ప్రజల కోసం సేవ చేయడానికి ఉన్నామంటూ ఓట్ల కోసం సీట్ల కోసం ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న పాలకవర్గం నారాయణఖేడ్ నియోజకవర్గంలో పాలు మండలాల్లో గ్రామల నుండి మండలాలకు ప్రజలు వెళ్తున్న క్రమంలో రోడ్డు బాగాలేక చిన్నపాటి వర్షం పడితే నీళ్లు నిలబడి రోడ్డు పూర్తిగా పాడైపోయి బురద మాయం కావడం నీళ్లున్న దగ్గర గుంత ఉందో లేదో తెలియని పరిస్థితి ఉందన్నారు నీళ్లు ఉన్నాయని ప్రయాణికులు అలాగే వెళుతుంటే గుంతలు ఉండడంతో ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితి ఉందన్నారు గ్రామస్థాయిలో ప్రజలు అనారోగ్యానికి గురైతే హాస్పిటల్ కి వెళ్ళాలి ఉంటె రోడ్లతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు ఎల్గోయ్, అతిమేల,ఏంజి ఒకరేని,రహదారి గాని గ్రామాలలో ప్రజలు ఉండే చౌరస్తా కూడలి వద్ద నీళ్లు నిలబడడంతో ప్రజలు రోడ్డు దాటలేకపోతున్నారు గ్రామాలలో ప్రజలతో మాట్లాడుతుంటే ఎన్నికలకు ప్రజాప్రతినిధులు పాలకులు మా దగ్గరికి వచ్చినప్పుడు ప్రతి వీధిలో రోడ్లు మోరి సమస్యలు పరిష్కరించిన వాళ్లకే మా ఓట్లు వేస్తామని ఆ విధంగా గ్రామ అభివృద్ధికి నోచుకుంటామని ప్రజలు తమరితో చెప్పుకొచ్చారని అన్నారు దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకత వ్యక్తమవుతోంది చెప్పుకొచ్చారు ఇప్పటికైనా పాలకులు ఆలోచించి గ్రామాలలో నెలకొన్న స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు వెయాలని ఆయన డిమాండ్ చేశారు లేనిచో ప్రజలను కూడగట్టి ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అరుణ్ కోటారి నర్సింలు గణపతి శ్రీను శ్రీకాంత్ రఘు గ్రామస్తులు

# గాంధారి మండలంలో హై మాక్స్ లైట్ల ప్రారంభం

## ఇందిరమ్మ ఇల్లు పరిశీలన: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రెడ్డి






**సంగారెడ్డి ఆగస్టు 10 ప్రజావినికిడి:**
ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ గాంధారి మండలం గండివేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హై మాక్స్ లైట్లను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో జానీ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణం జరుగుతున్న గృహాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జానీ కుటుంబ సభ్యులు మాకు ఇల్లు మంజూరు చేసి, మా కుటుంబ సొంత ఇంటి కలను నెరవేర్చిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కి మరియు సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. బిల్లులు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయడం లక్ష్యం. ఇందుకోసం గ్రామ పంచాయతీ సెక్రటరీలతో మీటింగ్‌లు నిర్వహించి పనుల పురోగతిపై నివేదికలు తీసుకుంటున్నాను అన్నారు.
అలాగే %–% ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పేద ప్రజల సొంత ఇంటి కల సాకారం అవుతుంది. మరిన్ని ఇళ్లు మంజూరు కావడానికి ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ కృషి చేస్తాను అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గాంధారి %గావీజ% చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ లు, గాంధారి పట్టణ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గండివేట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరామర్శ



**సంగారెడ్డి ఆగస్టు 10 ప్రజావినికిడి:**
నారాయణఖేడ్ నియోజకవర్గ సంజీవనరావుపేట్ గ్రామానికి చెందిన ఉప్పరి లక్ష్మణ్ సాగర్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్సపండి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి, వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మాజీ ఎంపీటీసీ భూపాల్,టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్, నాయకులు నాగారం అంజయ్య, వార్డు మెంబర్ సాయిలు, ఇస్మాయిల్, జావీద్, సాయిలు, సత్యం, గోపాల్ రెడ్డి, సాయిలు, తదితరులు ఉన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# సీఎం చంద్రబాబుని చూసి జగన్ అండ్ కో బుద్ధి తెచ్చుకోవాలి: ఎంపీ కలిశెట్టి

**విజయనగరం, ఆగస్టు 10:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. (ఆదివారం) విజయనగరంలో ఎంపీ కలిశెట్టి, మంత్రి కొండపల్లి పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి మీడియాతో మాట్లాడారు. వైసీపీ నేతలందరూ జగన్‌కి జ్ఞానోదయం చేయాలని హితవు పలికారు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు.సీఎం చంద్రబాబునాయుడుని చూసి జగన్ అండ్ కో బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. పరిశ్రమల స్థాపన కోసం చంద్రబాబు పాటుపడుతుంటే, పారిశ్రామిక వేత్తలు ఆంధ్రప్రదేశ్‌కు రావొద్దని జగన్ ప్రయత్నం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పనిచేస్తామంటే టీడీపీ నేతలు ఎప్పుడూ అడ్డుకోలేదని.. అయినా జగన్ ఏమీ చేయలేక పోయారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు.బొత్స సత్యనారాయణపై మంత్రి కొండపల్లి ఫైర్మంత్రిగా పనిచేసిన




బొత్స సత్యనారాయణ తన కుటుంబం ఎదుగుదలకే పాటుపడ్డారు తప్పా సొంత జిల్లాకు ఒరిగిందేమీ లేదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విమర్శించారు. వైసీపీ హయాంలో తాను ఏం చేస్తున్నది కూడా చెప్పుకోలేని దీనస్థితిలో బొత్స సత్యనారాయణ కాలం గడిపారని ఆక్షేపించారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడిపై వైసీపీ నేతలు నిందలు వేశారని మండిపడ్డారు మంత్రి కొండపల్లి శ్రీనివాస్.ఈ ఆరోపణలపై తనపై విచారణ జరిపించాలని అయ్యన్నపాత్రుడు గవర్నర్‌ని కోరారని గుర్తుచేశారు. విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి చేసిన అవినీతి, ఉత్తరాంధ్రాకు చేసిన అన్యాయంపై బొత్స సత్యనారాయణ విచారణ కోరగలరా అని ప్రశ్నించారు. ఎన్నికల ముం దు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ఘనత ప్రభుత్వానిదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డిపై చర్యలకు రంగం సిద్ధం



**తిరుమల, ఆగస్ట్ 10:** తిరుమల అంటేనే పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రం. ఈ క్షేత్రంలో.. అది కూడా ఆ దేవదేవుడు శ్రీవెంకటేశ్వర స్వామి వారు కొలువైన ఆనంద నిలయం వెలుపల రాజకీయాలు, రీల్స్ వంటివి చేయవద్దంటూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఇప్పటికే కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు అతిక్రమిస్తే చర్యలు తప్పవంటూ టీటీడీ క్లియర్‌కట్‌గా హెచ్చరించింది. అయితే ఈ ఆదేశాలను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సొంత మేనమామ, ఆ పార్టీ నేత రవీంద్రనాథ్ రెడ్డి అతిక్రమించారు. ఆదివారం ఉదయం శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల పలు రాజకీయ ఆరోపణలు చేశారు. ఆయన చేసిన రాజకీయ ఆరోపణల వీడియోలు.. మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయినాయి. దీంతో తిరుమలలో ఆయన ఇలా చేయడం ఏమిటంటూ రవీంద్రనాథ్ రెడ్డి వ్యవహార శైలిని పలువురు ప్రశ్నించారు.అలాగే ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు సైతం టీటీడీ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇదే అంశాన్ని టీటీడీ విజిలెన్స్ విభాగం పరిశీలిస్తుంది. తిరుమలలో శ్రీవారి ఆలయ పవిత్రతను దృష్టిలో ఉంచుకుని.. ఎవరు ఎటువంటి రాజకీయ వ్యాఖ్యలు కానీ.. రీల్స్ కానీ చేయవద్దంటూ ఇటీవల టీటీడీ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అలాంటి వేళ.. మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి.. టీటీడీ నిర్ణయాన్ని అతిక్రమించారని విజిలెన్స్ విభాగంగా నిర్ణయించింది. ఆ క్రమంలో ఆయనపై చర్యలు తీసుకునే దిశగా విజిలెన్స్ విభాగం అడుగులు వేస్తోంది.

# మనమిత్రలో మరిన్ని సేవలు

**చిత్తూరు కలెక్టరేట్, :** ప్రభుత్వ సేవలకోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా వాటిని ఇంటినుంచే పొందేందుకు రాష్ట్రప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకొచ్చింది. మనమిత్ర పేరిట అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఎక్కడినుంచైనా సేవలు పొందేందుకు, ఫిర్యాదులు చేసేందుకు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ పౌరసేవలు అందిస్తున్న ప్రభుత్వం వాటిని 700కు పెంచాలని నిర్ణయించింది. ఈనెల 15వ తేదీనుంచి మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ సేవలను అందించేలా చర్యలు చేపట్టారు.ఈ ఏడాది జనవరిలో 26 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 161 సేవలతో 'మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్' ప్రారంభం కాగా, సేవలను క్రమంగా పెంచారు. ప్రస్తుతం 500 సేవల దాకా అందుతున్నాయి. వీటిని 15వ తేది నుంచి 700దాకా పెంచాలని ప్రభుత్వం వేస్తున్న ప్రభుత్వం 'మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్' పేరుతో పౌరసేవలు సెల్‌ఫోన్ ద్వారా అందుబా టులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఇందులో విద్యార్థులకు పరీక్షల హాల్ టికెట్లు, రేషన్ కార్డుల సేవలు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ స్టేటస్‌లు తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. తెలుగు, ఆంగ్ల భాషల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి.పౌరులు ఒక్క క్లిక్‌తో




లైసెన్సులు, పన్నులు, బిల్లులు చెల్లించవచ్చు. ఆలయాల దర్శనాల బుకింగు, పరీక్షల ఫలితాలు ఇంటివద్దనుంచే తెలుసుకునే అవకాశం కల్పించారు. అన్ని శాఖల డేటాను ఆర్టీజీఎస్‌ఈ ప్రభుత్వం అనుసందానం చేసింది. ప్రతిఒక్కరి వ్యక్తిగత సమాచారం ప్రభుత్వం వద్ద ఉంది. దీనిని శాఖలవారీగా మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్‌కు అనుసంధానం చేశారు.క్యూఆర్ కోడ్‌తో ధ్రువపత్రాలు, ఇతర పౌరసేవలు పొందవచ్చు. భవిష్యత్తులో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా నకిలీ, అసలు గుర్తించే సౌలభ్యం అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ వాట్సాప్ నెంటరు. 9552300009ను మనమిత్ర పేరిట మీ ఫోన్‌లో నమోదుచేసుకోవాలి. ఆ నెంబరుకు హాయ్ అని సందేశం పంపాలి. వెంటనే ఏపీ ప్రభుత్వ లోగోతో ఒక సందేశం వస్తుంది. తద్వారా మీకు కావాల్సిన సేవను ఎంపిక చేసుకోవాలి. వెంటనే మీకు వాట్సాప్ ఏఐ ఆధారిత చాట్ బాక్స్‌లో లభ్యమయ్యే అన్ని ప్రభుత్వ సేవల జాబితా కనిపిస్తుంది. అందులో మీకు కావాల్సిన సేవను ఎంపిక చేసుకోవచ్చు. వాయిస్ కమాండ్‌ను కూడా ఉపయోగించుకోవచ్చు. మీరు కోరుకున్న సేవకు సంబంధించి చాట్ బాక్స్ మరికొన్ని అదనపు వివరాలు అడగవచ్చు. మీ ఆధార్ నెంబర్, మొబైల్ నెంబరు, లేదా సర్వీస్ రిక్వెస్ట్ ఐడీకలెక్టరేట్లో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ బోర్డు లాంటివి, మీరిచ్చిన కావాల్సిన సేవను వివరాలను ఒక్కసారి తనిఖీ చేసి, తర్వాత అందులో సిస్టమ్ మీకు రియల్ టైం అప్‌డేట్స్ ద్వారా ఒక కన్ఫర్మేషన్ సందేశం పంపుతుంది. చెల్లింపులకోసం భద్రతతో కూడిన ఒక పేమెంట్ లింకును కూడా పంపుతుంది. మీరు జరిపిన లావాదేవీలకు సంబంధించి డిజిటల్ కాపీ లేదా రసీదును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. చాట్‌బాక్స్‌లో ధ్రువీకరణ పత్రాలు, రశీదులు లేదా అక్నాలెడ్జ్‌మెంట్ రూపొందించి మీకు అందిస్తుంది.

# ఆ ఘనత మా ప్రభుత్వానిదే అనిత ఇంట్రెస్టింగ్ కామెంట్స్

**అనకాపల్లి జిల్లా, ఆగస్టు 10 :** రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి వంగలపూడి అనిత ఉద్ఘాటించారు. (ఆదివారం) అనకాపల్లి జిల్లాలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హెూం మంత్రి అనిత పర్యటించారు. తాండవ రిజర్వాయర్ ప్రాజెక్ట్ ఆయకట్టు నీటిని విడుదల చేశారు. నీటిని విడుదల చేసి, జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు తాండవ ఆయకట్టుపై ఎంతోమంది రైతులు ఆధారపడ్డారని చెప్పుకొచ్చారు. తాండవ రిజర్వాయర్ నీటి విడుదల కార్యక్రమంలో



పాల్గొనడం తన అదృష్టమని వ్యాఖ్యానించారు. గత జగన్ ప్రభుత్వంలో తాండవ రిజర్వాయర్‌ను పట్టించుకోలేదని విమర్శించారు. కనీసం గేట్ల మరమ్మతులు కూడా చేయలేదని ఆరోపించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో ఈ రిజర్వాయర్ గేట్లు మరమ్మతులు చేయించారని తెలిపారు వంగలపూడి అనిత .ఈ రిజర్వాయర్ ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీటిని ఇస్తున్నామని ఉద్ఘాటించారు. తుని, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల రైతులు ఈ రిజర్వాయర్‌పై ఆధారపడ్డారని వెల్లడించారు. తమ ప్రభుత్వంలో పంటలకు గిట్టుబాట ధర కల్పిస్తున్నామని నొక్కిచెప్పారు. బుడమేరు గట్టులు మరమ్మతులు చేయకపోవడంతోనే వరదలు వచ్చాయని వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# అడవి తల్లి బాటపై ప్రత్యేక ఫోకస్ అధికారులకు పవన్ కళ్యాణ్ సూచనలు

**అమరావతి:** రాష్ట్ర పంచాయతీరాజ్ అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో 'అడవి తల్లి బాట' పేరిట చేపట్టిన నూతన రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆయన సూచించారు. పనులు పూర్తయితే 625 గిరిజన ఆవాసాలకు మెరుగైన రహదారి సౌకర్యం ఏర్పాటవుతుందని తెలిపారు. డోలీరహిత గిరిజన ఆవాసాలే లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రోడ్ల నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. రెండు వారాలకు ఒకసారి శాఖాపరంగా సమీక్షించి నిర్మాణ పురోగతిపై నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, డోలీరహిత గిరిజన ఆవాసాలు ఉండాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తోందని స్పష్టం చేశారు. అధికారులందరి.. సమీష్ట కృషితోనే ఇది సాధ్యపడుతుందని చెప్పుకొచ్చారు.అడవి తల్లి బాటపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.ప్రధాని నరేంద్ర



మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పీఎం జన్‌మన్ పథకం ద్వారా రూ.555.6 కోట్లు నిధులు కేటాయించి సహకారం అందించిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. అదే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించుకొంటున్నట్లు వివరించారు. ఇన్ని అవకాశాలు ఉన్నందున అడవి తల్లి బాట పనుల విషయంలో అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు. స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారి రోడ్డు సౌకర్యం పొందే ఆవాసాలు కూడా ఈ పథకంలో ఉన్నాయని గుర్తుచేశారు. కాబట్టి గిరిజన ప్రాంతాల్లో చేపట్టిన పనుల గురించి స్థానికులకు కూడా తెలియజేయడం ఎంతో అవసరని అభిప్రాయపడ్డారు. డోలీరహిత ఆవాసాలు ఉండాలనే సంకల్పంతో చేపట్టిన విషయాన్ని చెప్పాలని పేర్కొన్నారు. తద్వారా వారి సహకారం, ప్రోత్సాహం కూడా లభిస్తుందని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

# పవన్‌ను బంధించింది ఎవరు

- తిరుపతి నుంచి చిత్తూరుకు ఎలా వెళ్లాడు?
-' వైసీపీ దాడి ఘటనపై కొనసాగుతున్న దర్యాప్తు




**తిరుపతి(నేరవిభాగం),:** వైసీపీ నేతల చేతిలో దారుణ హింసకు గురైన పవన్ కుమార్‌ను చిత్తూరులో బంధించింది ఎవరు? అతని వాయిస్ రికార్డు చేసి వీడియోలు విడుదల చేసిందెవరు? తిరుపతిలో దాడికి గురైన పవన్ చిత్తూరుకు ఎలా వెళ్లాడు? రౌడీ మూకలకు భయపడి తలదాచుకున్నాడా? లేకుంటే ఎవరైనా బలవంతంగా తీసుకెళ్లి బంధిం చారా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ వ్యవహారంలో తిరుపతికి చెందిన వైసీపీ కీలక నేతల ప్రమేయంపైనా ఆరా తీస్తున్నారు.గొడవకు కారణాలపై ఆరాతిరుపతిలోని ఒక హెూటల్‌లో రిసెప్షనిస్టుగా పనిచేస్తున్న పవన్ కుమార్‌కు, వైసీపీ నేతలకు మధ్య గొడవకు గల కారణాలపైనా పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. కేవలం డబ్బు వ్యవహారమేనా లేదా పాత కక్షలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీస్తున్నారు.దర్యాప్తు వేగవంతంఈ ఘటనను ప్రభుత్వ పెద్దలు సీరియస్‌గా తీసుకోవడంతో జిల్లా పోలీసులు దర్యాప్తులో వేగం పెంచారు. అదనపు ఎస్పీ నేతృత్వంలో డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది టీమ్‌లుగా విడిపోయి దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి, బైక్ రెంటల్ అధినేత జగదీశ్వరరెడ్డిలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. పోలీసుల అదుపులో ఉన్న మరో నిందితుడు దినేష్‌ను విచారిస్తున్నారు. మరికొందరు అనుమానితుల పాత్రపై దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.998 కోట్లతో కండ్లకోయలో ఐటీ పార్కు

మేడ్చల్-
మల్కాజిగిరి జిల్లా కండ్లకోయ వద్ద రాష్ట్రంలోనే ఎత్తయిన భారీ ఐటీ సౌధాన్ని నిర్మించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ప్రైవేటు భాగస్వామ్యంతో రూ.998 కోట్లతో ఈ భారీ నిర్మాణం చేపట్టనున్నట్లు అప్పట్లో ప్రకటించారు. 100 కంపెనీలకు వసతి కల్పించి లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలంగాణ గేట్‌వే పేరిట మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కండ్లకోయ అవుటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద రాష్ట్రంలోనే ఎత్తయిన భారీ ఐటీ సౌధాన్ని రూ.998 కోట్లతో ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఐటీ పార్కులో కార్యాలయ భవనాలు, వాణిజ్య కేంద్రం, హెూటల్, నివాస భవనాలు, ఆతిథ్య కేంద్రాలు, వాణిజ్య సముదాయాలుంటాయి. 100 కంపెనీలకు అందులో వసతి కల్పించి, లక్ష మందికి ఉపాధి కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యం.దీనికోసం ఐటీ సౌధం ఉమ్మడి అభివృద్ధి పేరిట రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ) ప్రైవేటు సంస్థల నుంచి ప్రతిపాదనలు కోరింది. ఒకే సంస్థ లేదా వివిధ సంస్థలతో కూడిన కన్సార్షియాల నుంచి బిడ్లను ఆహ్వానించింది. ఈ భారీ ప్రాజెక్టుకు సీఎం కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని 2022లో ఫిబ్రవరి 17న మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఇందులో నిర్మించే ఐటీ సౌధంలో ఐటీ, దాని అనుబంధ కార్యకలాపాలకు 11 లక్షల చదరపు అడుగులు, ఐటీయేతర కార్యకలాపాలకు 11 లక్షల చదరపు అడుగులు కేటాయించేలా ప్రతిపాదించారు.



నిర్మాణానికి ముందుకొచ్చే సంస్థ టీఎస్ఐఐసీతో ఒప్పందం చేసుకుని ఐటీ సౌధాన్ని నిర్దేశించిన గడువులోపు నిర్మించి అప్పగించాలి. కేటాయించిన మొత్తం 10.12 ఎకరాల స్థలంలో 40 మీటర్ల ఎత్తులో 14 అంతస్తులు 22 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఐటీ పార్కును నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్



**కడప:** గత కొంతకాలంగా జిల్లా పోలీసులుకు నిద్రలేకుండా చేసిన మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ నాగ దస్తగిరి రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. నాగ దస్తగిరితో పాటు మరో ఐదుగురు స్మగ్లర్లను మైదుకూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అరెస్ట్ వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు.మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలో ఆరు మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ అశోక్ కుమార్ వివరించారు. వారి నుంచి ఒక టన్ను ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ అరెస్టులో.. మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ ఇరగంరెడ్డి నాగదస్తగిరి రెడ్డి పట్టుబడినట్లు తెలిపారు. నాగదస్తగిరిపై ఇప్పటికే 86 ఎర్రచందనం కేసులు, 34 చోరీ కేసులు, 3 పీడీ యాక్టు కేసులు ఉన్నాయని తెలిపారు. అతని భార్య లాలుబీని కూడా వారం క్రితం పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పీ అశోక్ వెల్లడించారు. నాగదస్తగిరిని అరెస్ట్ చేసిన మైదుకూరు పోలీసులను ఎస్పీ అభినందించారు

# స్ట్రేలియా సిరీస్ తర్వాత రోహిత్, కోహ్లీ మరో షాకింగ్ డెసిషన్



టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ మరో షాకింగ్ డెసిషన్ తీసుకోబోతున్నారా? ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత తమ నిర్ణయాన్ని వెల్లడించనున్నారా? అవుననే అంటున్నాయి బీసీసీఐ వర్గాలు. గతేడాది టీ-20 ప్రపంచకప్ తర్వాత ఇద్దరూ ఒకేసారి అంతర్జాతీయ టీ-20లకు వీడ్కోలు పలికారు. ఇక, ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత ఇద్దరూ ఒకేసారి టెస్ట్ ఫార్మాట్ నుంచి వైదొలిగారు. ప్రస్తుతం వీరిద్దరూ వన్డేల్లో మాత్రం టీమిండియాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.వైట్ బాల్ క్రికెట్‌లో గొప్ప ఆటగాళ్లుగా పేరు తెచ్చుకున్న కోహ్లీ, రోహిత్ త్వరలోనే వన్డే క్రికెట్ నుంచి కూడా వైదొలగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో ఆస్ట్రేలియాలో టీమిండియా వన్డే సిరీస్ ఆడబోతోంది. ఆ సిరీస్ తర్వాత రోహిత్, కోహ్లీ ఒకేసారి వన్డేలకు కూడా రిటైర్మెంట్ ప్రకటించవచ్చని తెలుస్తోంది. నిజానికి వీరిద్దరూ 2027 వన్డే ప్రపంచకప్ వరకు కొనసాగాలని భావిస్తున్నట్టు ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే ఆ ప్రపంచకప్ ఆడాలంటే బీసీసీఐ నిబంధనల ప్రకారం వీరిద్దరూ ఈ ఏడాది డసె బర్‌లో జరిగే దేశీయ వన్డే సిరీస్ అయిన విజయ్ హజారే ట్రోఫీ ఆడవలసి ఉంటుంది ఈ నేపథ్యంలో విజయ్ హజారే ట్రోఫీ కీలకం కాబోతోంది. ఈ ట్రోఫీలో ఆడితేనే రోహిత్, కోహ్లీ పేర్లను ప్రపంచకప్ కోసం పరిశీలిస్తారు. ఆ ట్రోఫీలో మెరుగ్గా రాణించిన యువ ఆటగాళ్ల వైపే సెలెక్టర్లు మొగ్గుచూపుతారనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలనే ఉద్దేశంతో వీరిద్దరూ ఆస్ట్రేలియాలోనే తమ రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఊహాగానాలు వినబడుతున్నాయి. ఆస్ట్రేలియాలో ఈ ఏడాది అక్టోబర్‌లో జరిగే వన్డే సిరీస్ ముగిసిన తర్వాత 2027 ప్రపంచకప్ లోపు టీమిండియా మరో ఆరు వన్డే సిరీస్‌లు ఆడబోతోంది.

# త్వరలో పబ్లిక్ ఇష్యూకి ఎస్‌బీఐ ఎంఎఫ్ జనరల్ ఇన్సూరెన్స్

## ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి




**హైదరాబాద్ :** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ).. తన రెండు అనుబంధ సంస్థలను స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ చేసేందుకు సిద్ధమవుతోంది. బ్యాంక్ అనుబంధ సంస్థలైన ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్, అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ సంస్థలను పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కి తీసుకువచ్చే విషయాలను పరిశీలిస్తున్నట్లు ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి వెల్లడించారు. శనివారం నాడిక్కడ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్.. ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్ శాఖలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాటా ్లడారు. ప్రస్తుతం ఈ రెండు అనుబంధ సంస్థలను మార్కెట్లో లిస్టింగ్ చేసే విషయాన్ని చురుగ్గా పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. అయితే ఎప్పటిలోగా వీటిని లిస్ట్ చేయాలనే దానిపై ఇంకా ఒక నిర్ణయం తీసుకోలేదన్నారు. ఎస్‌బీఐ కింద మొత్తం 18 నాన్ బ్యాంకింగ్ అనుబంధ సంస్థలున్నాయని, వీటిల్లో జీవిత బీమా, బీమాయేతర, మ్యూచువల్ ఫండ్స్ వంటి సంస్థలు ప్రపంచ స్థాయి ఆర్థిక సర్వీసులు అందిస్తున్నాయని తెలిపారు. ఈ అనుబంధ సంస్థల్లో ఎస్‌బీఐ రూ.6,500 కోట్లు పెట్టుబడిగా పెడితే ప్రస్తుతం వీటి విలువ రూ.4 లక్షల కోట్లకు చేరుకుందని శెట్టి వివరించారు. సుంకాల ప్రభావం పరిమితమే..అమెరికా గరిష్ఠ సుంకాల ప్రభావం భారత్‌పై అంతగా ఉండదని ఎస్‌బీఐ చైర్మన్ శెట్టి తెలిపారు. భారత్ నుంచి అమెరికా సహా వివిధ దేశాలకు పెద్దఎత్తున ఎగుమతులు జరుగుతున్నాయని, దీంతో సుంకాల ప్రభావం తక్కువగా ఉంటుందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. రసాయనాలు, టెక్స్‌టైల్స్, వజ్రాభరణాలు, ఆక్వా రంగంపై మాత్రమే ఈ సుంకాల ప్రభావం అధికంగా ఉండనుందని, అయితే ఈ రంగాలకు ఎస్‌బీఐ ఇచ్చిన రుణాలు కూడా చాలా పరిమిత స్థాయి లోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ ఈ రంగాలకు ప్రభుత్వం ఉపశమనం కల్పిం చాలని నిర్ణయిస్తే అప్పటి పరిస్థితుల ఆధారంగా తాము ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని ఆయన వివరించారు.హెల్త్ ఇన్సూరెన్స్ కోసం ప్రత్యేక శాఖలుఎస్‌బీఐ జనరల్ ఇన్సూ రెన్స్ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో హెల్త్ ఇన్సూరెన్స్ కోసం ప్రత్యేక శాఖలను ప్రారంభించింది. తెలుగు రాష్ట్రా ల్లోని ప్రధాన పట్టణాల్లో మొత్తం 30 ప్రత్యేక శాఖలను ప్రారంభించినట్లు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ నవీన్ చంద్ర ఝా వెల్లడించారు. అందరికీ ఆరోగ్య బీమా అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. భవిష్యత్‌లో వీటిని దేశవ్యాప్తంగా విస్తరించ న్నున్నట్లు ఆయన చెప్పారు. సంస్థకు చెందిన అన్ని రకాల బీమా ఉత్పత్తులు ఈ శాఖల్లో అందుబాటులో ఉంటాయని ఝా తెలిపారు.

# డకెట్ సవాల్‌ను స్వీకరించా అందుకే అలా వీడ్కోలు పలికాను



అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ప్రవర్తనపై దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ ఔట్ చేసిన తర్వాత.. అతడి భుజంపై చేయి వేసి మాట్లాడినందు భారత పేసర్‌పై నిషేధం విధించాలని డకెట్ కోచ్ డిమాండ్ చేస్తున్నాడు. తన ప్రవర్తన వివాదాస్పదం కావడంపై ఆదివారం ఆకాశ్ దీప్ స్పందించాడు. ఓవల్ టెస్టులో డకెట్ సవాల్ విసరడం వల్లనే తాను అలా వీడ్కోలు పల కానని.. అంతే తప్ప అందులో వేరే ఉద్దేశమేది లేదని ఆకాశ్ తెలిపాడు.సిరీస్ ఫలితాన్ని నిర్ణయించిన ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ఓవర్లో డకెట్ బౌండరీలతో చెలరేగాడు. బజ్ బాట్ ఆటతో చెలరేగుతూ స్కోర్ బోర్డును ఉరికిం చాడు. 'నువ్వు నన్ను ఔట్ చేయలేవు' అని అనడంతో ఆకాశ్ అవునా.. 'ఔట్ చేసి తీరుతాను' అనుకున్నాడు. హాఫ్ సెంచరీతో విరుచుకుపడిన అతడిని ఔట్ చేసి ఇంగ్లండ్‌కు షాకిచ్చాడు భారత పేసర్. 'నాకు డకెట్‌పై మంచి రికార్డు ఉంది. అతడిని పలుమార్లు ఔట్ చేశాను. లెఫ్ట్ హ్యాండర్లను వెనక్కి పంపడం అంటే నాకిష్టం. డకెట్ ఏమీ ప్రత్యేకం కాదు. కానీ, ఆ రోజు మాత్రం అతడు నా లైన్ అండ్ లెంగ్త్‌ను దెబ్బతీశాడు. సహజమైన షాట్లకు బదు ఓలు రివర్స్ స్వీప్, స్వీప్ షాట్లతో నాపై పైచే యి సాధించాడు. అంతేకాదు 'ఈ రోజు నాది. ఔట్ చేయలేవు' అని నాతో అన్నాడు.

# బ్యాంకింగ్ సేవల్లో సమస్యలున్నాయా



ఆర్‌బీఐకి ఫిర్యాదు చేస్తే సరిప్రస్తుతం రోజువారీ జీవితంలో ఆర్థిక లావాదేవీలు నిత్యకృత్యమై పోయాయి. అవి బ్యాంకుల ద్వారా కావచ్చు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు (ఎన్‌బీఎఫ‌సీలు) లేదా డిజిటల్ పేమెంట్స్ కావచ్చు. టెక్నాలజీ పుణ్యమాని వీటి సేవలు ఎంత సులభమయ్యాయో.. అదే సమయంలో సమస్యలూ పెరిగిపోతున్నాయి. ఈ సమస్యలపై సంబంధిత సంస్థలకు ఫిర్యాదు చేసినా సరైన స్పందన ఉండదు. ఉన్నా.. అది మొక్కుబడిగానే ఉంటోంది. అయితే వీటన్నిటికి పరిష్కారం చూపేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ప్రత్యేకంగా ఒక ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. లావాదేవీలు లేదా ఇతరత్రా బ్యాంకింగ్ సమస్యలు ఏమైనా ఉంటే ఖాతాదారులకు తన కంప్లయెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఎంఎస్) ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఆర్‌బీఐ పరిష్కారం చూపుతోంది. ఆ వివరాలు మీకోసం..ఎప్పుడు ఫిర్యాదు చేయాలి?సేవల్లో లోపాలు ఉంటే ముందు సంబంధిత బ్యాంకు, ఎన్‌బీఎఫ‌సీ లేదా డిజిటల్ పేమెంట్ చానల్ పార్ట్‌నర్ కే ఫిర్యాదు చేయాలి. ఆ ఫిర్యాదును సంబంధిత సంస్థలు నెల రోజుల్లోగా పరిష్కరించాలి. ఈ నెల రోజుల్లో వాటి నుంచి సమాధానం రాకపోయినా, వచ్చినా వారి సమాధానం మీకు సంతృప్తిక రంగా లేకపోయినా నేరుగా ఛిఝట .టఛజీ.చిటజ.జ్ఞీ? పోర్టల్ ద్వారా ఆర్‌బీఐ కి ఫిర్యాదు చేయవచ్చుపరిష్కార ప్రక్రియ మీ ఫిర్యాదు అందిన వెంటనే ఆర్‌బీఐ.. పరిష్కారం కోసం సంబంధిత సంస్థలకు పంపిస్తుంది. సంబంధిత సంస్థలు దీనికి నిర్ణీత గడువులోగా సమాధానం ఇవ్వాలి. సమాధానం రాకుంటే అంబుడ్స్‌మన్ రంగంలోకి దిగుతుంది. ఇందుకు మీ నుంచి మరింత సమాచారం అవసరమైతే అడుగుతుంది. అవసరమనుకుంటే సంబంధిత సంస్థ, ఫిర్యాదు చేసిన ఖాతాదారుడి మ?ధ్య అంబుడ్స్‌మన్ మధ్యవర్తిత్వం వహించి సమస్య పరిష్కరిస్తుంది. సీఎంఎస్ పోర్టల్ ద్వారా అందే ఫిర్యాదుల్లో చాలా వరకు నెల రోజుల్లో పరిష్కారమ వుతాయి. మధ్యవర్తిత్వం విఫలమైతే అంబుడ్స్ మన్ నిర్ణయం తీసుకుం టుంది. ఆ నిర్ణయం మీకు అంగీకారమైతే సంబంధిత సంస్థలు నెల రోజుల్లోగా కచ్చితంగా దాన్ని అమలు చేయాలి.నచ్చకపోతే ?అంబుడ్స్‌మన్ తీర్పు ఫిర్యాదుదారుడికి నచ్చితే సరి. లేకపోతే తీర్పు వెలువడిన నెల రోజుల్లోగా ఆర్‌బీఐకే చెందిన అప్పిలేట్ అథారిటీకి అప్పీల్ చేసుకోవచ్చు. ఈ సంస్థ తీర్పు కూడా నచ్చకపోతే ఫిర్యాదుదారుడు కన్స్యూమర్ కోర్టు లేదా న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు.అంతా ఉచితంఆర్‌బీఐ సీఎంఎస్ పోర్టల్ సేవలు పూర్తిగా ఉచితం. బ్యాంకులు, ఎన్‌బీఎఫ‌సీలు లేదా పేమెంట్ చానల్స్ ఆఫీసు మెట్లు ఎక్కకుండానే మీ ఫిర్యాదులను ఈ పోర్టల్ ద్వారా ఉచితంగా పరిష్కరించుకోవచ్చు. కాకపోతే అన్ని సాక్ష్యాలు పక్కాగా ఉండాలి.ఏ వివరాలు ఇవ్వాలి ఫిర్యాదులో మీ పేరు, ఫోన్ నంబరు, చిరునామా, సమస్య ఉన్న బ్యాంకు, ఎన్‌బీఎఫ‌సీ వివరాలు, సమస్య వివరాలు ఇవ్వాలి. సమస్య పరిష్కారం కోసం ఆయా సంస్థలతో మీరు జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు, ఫిర్యాదు రిఫరెన్స్ నంబర్లు, స్క్రీన్ షాట్ల వివరాలను కూడా అప్‌లోడ్ చేయాలి. ఈ వివరాల ఆధారంగా మీకు ఒక రిఫరెన్స్ నంబరు జనరేట్ అవుతుంది.

# డకెట్ సవాల్‌ను స్వీకరించా అందుకే అలా వీడ్కోలు పలికాను



అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ప్రవర్తనపై దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ ను ఔట్ చేసిన తర్వాత.. అతడి భుజంపై చేయి వేసి మాట్లాడినందు భారత పేసర్‌పై నిషేధం విధించాలని డకెట్ కోచ్ డిమాండ్ చేస్తున్నాడు. తన ప్రవర్తన వివాదాస్పదం కావడంపై ఆదివారం ఆకాశ్ దీప్ స్పందించాడు. ఓవల్ టెస్టులో డకెట్ సవాల్ విసరడం వల్లనే తాను అలా వీడ్కోలు పల కానని.. అంతే తప్ప అందులో వేరే ఉద్దేశమేది లేదని ఆకాశ్ తెలిపాడు.సిరీస్ ఫలితాన్ని నిర్ణయించిన ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ఓవర్లో డకెట్ బౌండరీలతో చెలరేగాడు. బజ్ బాట్ ఆటతో చెలరేగుతూ స్కోర్ బోర్డును ఉరికిం చాడు. 'నువ్వు నన్ను ఔట్ చేయలేవు' అని అనడంతో ఆకాశ్ అవునా.. 'ఔట్ చేసి తీరుతాను' అనుకున్నాడు. హాఫ్ సెంచరీతో విరుచుకుపడిన అతడిని ఔట్ చేసి ఇంగ్లండ్‌కు షాకిచ్చాడు భారత పేసర్. 'నాకు డకెట్‌పై మంచి రికార్డు ఉంది. అతడిని పలుమార్లు ఔట్ చేశాను. లెఫ్ట్ హ్యాండర్లను వెనక్కి పంపడం అంటే నాకిష్టం. డకెట్ ఏమీ ప్రత్యేకం కాదు. కానీ, ఆ రోజు మాత్రం అతడు నా లైన్ అండ్ లెంగ్త్‌ను దెబ్బతీశాడు. సహజమైన షాట్లకు బదులు రివర్స్ స్వీప్, స్వీప్ షాట్లతో నాపై పైచేయి సాధించాడు. అంతేకాదు 'ఈ రోజు నాది. నువ్వు నన్ను ఔట్ చేయలేవు'అన్నాడు.

# జియో అదిరిపోయే ఆఫర్ రీఛార్జ్ చేసుకుంటే నెట్‌ఫ్లిక్స్ ఫ్రీ




మీకు ఇష్టమైన షోలు , సినిమాలను నెట్‌ఫ్లిక్స్‌లో అదనపు డబ్బు చెల్లించకుండా చూడాలనుకుంటే, రిలయన్స్ జియో మీకు గొప్ప ఆఫర్‌ను తీసుకొచ్చింది. కొన్ని ప్రత్యేక జియో ప్రీపెయిడ్ ప్లాన్‌లతో, మీరు ఇప్పుడు ఉచిత నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ పొందుతారు. ప్రత్యేక బిల్లు లేదు, ఇబ్బంది లేదు, రీఛార్జ్ చేసి వెంటనే స్ట్రీమింగ్ యాక్సెస్ చేయవచ్చు., మొబైల్ నెట్‌ఫ్లిక్స్ ఒకే ప్లాన్‌లో..సాధారణంగా నెట్‌ఫ్లిక్స్ నెలవారీ ప్లాన్ కొన్ని వందల రూపాయలు ఉంటుంది. కానీ జియో యొక్క ఈ ప్రత్యేక రీఛార్జ్ ప్యాక్‌లలో, మీరు మొబైల్ రీఛార్జ్, నెట్‌ఫ్లిక్స్ రెండింటి ప్రయోజనాన్ని పొందుతారు. దీంతో పాటు జియోటీవీ, జియోక్లౌడ్ సౌకర్యాన్ని లభిస్తుంది. వినోదం, డేటా ఒకే రీఛార్జ్‌లో అయితపోతుంది.రూ. 1,299 ప్లాన్ చెల్లుబాటు: 84 రోజులుఇతర ప్రయోజనాలు: అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 బోనస్: నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్, జియోటీవీ ,జియోక్లౌడ్ యాక్సెస్‌తక్కువ నెట్ ఉపయోగించే వారికి ఈ ప్లాన్ బెటర్.రూ.1,799 ప్లాన్ చెల్లుబాటు: 84 రోజులుఇతర ప్రయోజనాలు: అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 బోనస్: నెట్‌ఫ్లిక్స్ బేసిక్ ప్లాన్, జియోటీవీ, జియోక్లౌడ్ యాక్సెస్మీరు ఎక్కువగా వీడియో స్ట్రీమింగ్, ఆన్‌లైన్ గేమింగ్, వీడియో కాలింగ్ లేదా పెద్ద ఫైల్‌లను డౌన్‌లోడ్ చేస్తుంటే.. ఈ ప్లాన్ మీకు మంచిది.ఆఫర్‌ను ఎలా పొందాలి యాప్, జియో వెబ్‌సైట్ లేదా ఏదైనా యూపీఐ యాప్ నుండియొక్క ఈ ప్రత్యేక రీఛార్జ్ రూ.1,299 లేదా రూ.1,799కి రీఛార్జ్ చేయండి. రీఛార్జ్ యాక్టివేట్ అయిన తర్వాత మీ నెట్‌ఫ్లిక్స్ ఖాతాను లింక్ చేయండి. మీకు ఇష్టమైన కంటెంట్‌ను తక్షణమే ఆస్వాదించ వచ్చు. జియోలోని కొన్ని ఇతర ప్లాన్‌లు జియోహా ట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వంటి సబ్‌స్క్రిప్షన్‌లను కూడా అందిస్తాయి.ఎయిర్‌టెల్ ప్రయోజనా లు.రూ. 181 ప్లాన్: 30 రోజుల చెల్లుబాటు, డేటా, ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ప్లే సబ్‌స్క్రిప్షన్, ఇందులో సోనిలివ్ సహా22ం ప్లాట్‌ఫామ్‌లకు ఉచిత యాక్సెస్ ఉంటుంది.రూ. 451 ప్లాన్: 30 రోజుల యూపీఐ యాఎచెల్లు బాటు, 50డేటా. జియో హాట్‌స్టార్‌కు సబ్‌స్క్రిప్షన్ లభిస్తుంది. దీని ద్వారా మీరు క్రికెట్, బాలీవుడ్, వెబ్ సిరీస్‌లను చూడవచ్చు.

# తొలి టీ20 సఫారీ, ఆసీస్ స్క్వాడ్‌లో ఉన్నది వీళ్లే



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో తలపడిన దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియా మరోసారి తలపడనున్నాయి. టెస్టు గద పోరులో హోరాహోరీగా ఢీకొన్న ఇరుజట్లు ఈసారి పొట్టి సిరీస్‌కు సిద్ధమవుతున్నాయి. మిచెల్ మార్ష్ సారథ్యంలోని ఆసీస్, ఎడెన్ మర్క్‌రమ్ నేతృత్వంలోని ప్రొటీస్ టీమ్ మధ్య ఆగస్టు 10 ఆదివారం తొలి మ్యాచ్‌తో మూడు టీ20ల సిరీస్ షురూ కానుంది.వారం రోజుల ఈ సిరీస్‌కు డార్విన్స్ మర్రార స్టేడియం వేదిక కానుంది. దాదాపు 17 సంవత్సరాల తర్వాత ఆస్ట్రేలియాలోని ఈ ఉత్తర భాగంలో క్రికెట్ మ్యాచ్‌లు జరుగబోతున్నాయి. రికార్డుల విషయానికొస్తే.. ఇప్పటివరకూ ఇరుజట్లు 25 టీ20లు ఆడాయి. వీటిలో కంగారూ జట్టు 25 విజయాలతో ఆధిపత్యం చెలాయించగా సఫారీ జట్టు మాత్రం 8 మ్యాచుల్లో గెలిచిందంతే. క్రికెట్ అభిమానులు స్టార్ స్పోర్ట్స్ ఛానెల్లో, జియో హాట్‌స్టార్ యాప్‌లో మ్యాచ్‌లను లైవ్‌గా చూడొచ్చు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ‘వార్2’ బొమ్మ అదిరిపోయింది: ఎన్టీఆర్

స్టార్ హీరోలు ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కలిసి నటించిన యాక్ష న్ థ్రిల్లర్ ‘వార్ 2’. యష్ రాజ్ ఫీలిమ్స్ బ్యానర్ లో దర్శకుడు అయాన్ ముఖర్జీ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఈనెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకలో హీరో ఎన్టీఆర్ మాట్లాడుతూ.. ‘ 25 సంవత్సరాలు క్రితం ‘కహోనా ప్యార్ హై’లో హృతిక్ డ్యాన్స్ చూసి మైమరచి పోయాను. డాన్స్ అంటే నాకు మైఖేల్ జాక్సన్ మాత్రమే. ఇప్పుడు ఇండియాలో ఉన్న గొప్ప నటుల్లో హృతిక్ రోషన్ ఒకరు. ఇండియాలో గొప్ప డ్యాన్సర్ హృతిక్ రోషన్. ఆయనతో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నా. ఇది ఎన్టీఆర్ చేస్తున్న హిందీ సినిమానే కాదు, హృతిక్ చేస్తున్న తెలుగు మూవీ కూడా. నేను ’వార్ 2’ చేయడానికి ముఖ్య కారణం.. కథ, అందులో బలం, దర్శకుడు, ‘నువ్వు ఈ సినిమా చేయాలి. మీ అభిమానులు గర్వపడేలా ఈ మూవీ తీస్తా’ అని చెప్పి నాకు నమ్మకం కలిగించిన ఆదిత్య చోప్రాకి నా ధన్యవాదాలు. ఆయన మాట నమ్మకుండా ఉండి ఉంటే, మీ ముందు ఇంత గర్వంగా నిలబడి ఉండేవాడిని కాదు. యశ్‌రాజ్ ఫిలమ్స్ యూనివర్స్‌లోకి నన్ను తీసుకున్నందుకు కృతజ్ఞతలు. ఈ సినిమా అద్భుతమైన అవుట్‌పుట్ రావడానికి దర్శకుడు అయాన్ ఎన్నో నిద్ర లేని రాత్రులు గడిపారు. ‘వార్2’ బొమ్మ అదిరి పోయింది‘ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగవంశీ, ఎన్‌టిఆర్, ఆయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్, అక్షయ విధానీ, త్రివిక్రమ్ శ్రీనివాస్, దిల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.





## మహేష్ కన్నా ముందే పవన్ మెడలో త్రిశూలం లాకెట్



సూపర్ స్టార్ మహేష్ బాబు 50వ పుట్టిన రోజు సందర్భంగా అభిమానులకు ప్రత్యేక గిఫ్ట్ అందించారు దర్శకుడు రాజమౌళి. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న రాజమౌళి మహేష్ బాబు కాంబినేషన్ ప్రాజెక్ట్ 29 కి సంబంధించి ఆసక్తికర అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈ స్పెషల్ డేకి గిఫ్ట్‌గా ఓ పోస్టర్‌ను విడుదల చేస్తూ, నవంబర్‌లో సినిమా గ్లింప్స్ రానుందని అధికారికంగా ప్రకటించారు. అయితే రిలీజ్ చేసిన పోస్టర్‌లో మహేష్ ఫేస్ కనిపించకపోయినా, ఆయన మెడలో ఉన్న లాకెట్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ లాకెట్‌లో మూడు నామాలు, త్రిశూలం, ఢమరుకం, నంది, రుద్రాక్షలు వరుసగా అమర్చబడి ఉన్నాయి. అయితే ఇది సాధారణ లాకెట్ కాదు, దీని డిజైన్‌లో హిందూ మైథలాజీలో శివుడికి సంబంధించిన ప్రతీకలు ఉండటంతో కథలో శివతత్వానికి సంబంధించిన అంశాలు ఉండే అవకాశంపై ఊహాగానాలు పెరిగిపోయాయి. ఈ లాకెట్ చూసిన పలువురు సినీ విశ్లేషకులు, అభిమానులు.. “బాహుబలి తరహాలోనే ఈ సినిమాలో కూడా శివుడహిందూ మైథలాజీలో బ్యాక్‌డ్రాప్‌లో సన్నివేశాలు ఉంటాయా?” అంటూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. మరోవైపు ఈ చిత్ర కథ లాకెట్ చుట్టూ కథ తిరుగుతుందా, లేకుంటే అందరి దృష్టి మరల్చడానికి ఇలాంటి సర్‌ప్రైజ్ ఇచ్చారా అని ముచ్చటించుకుంటున్నారు. ఇక ఇదిలా ఉంటే పవన్ కళ్యాణ్ ‘అత్తారింటికి దారేది’, ‘బ్రో’ చిత్రాల్లో ఇలాంటి లాకెట్ ధరించాడు. ఈ లాకెట్లు అప్పట్లో ఎంత వైరల్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు మహేష్ బాబు మెడలో కనిపించిన లాకెట్ కూడా అంతే వైరల్ అవుతోంది. ఈ లాకెట్ కూడా మార్కెట్‌లోకి వస్తే, భారీగా సేల్స్ జరగడం ఖాయం అంటున్నారు. మొత్తానికి రాజమౌళి అందరి దృష్టి ఆ లాకెట్‌పై పడేలా చేసి మూవీపై మరింత ఆసక్తి పెంచాడు. ఇక మహేష్ బాబు %-% రాజమౌళి కాంబినేషన్‌కు ఇది తొలి సినిమా కాగా, అంతర్జాతీయ స్థాయిలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ యాక్షన్ అడ్వెంచర్ డ్రామా గా రూపొందుతుందని సమాచారం. నవంబర్‌లో గ్లింప్స్ వస్తుండటంతో, ఆ రోజు అభిమానులు మినీ పండుగ జరుపుకోనున్నారు.

## ఆంధ్రా కింగ్ తాలుకా సినిమా ఏమైంది రామ్ ఇచ్చిన క్లారిటీ ఇదే

టాలీవుడ్‌లో యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరోగా పేరు సంపాదించుకున్న రామ్ పోతినేనికి అందం, అభినయం, మాస్ క్రేజ్ అన్నీ ఉన్నాయి. కానీ కథల ఎంపిక విషయంలో జరుగుతున్న పొరపాట్లు అతన్ని స్టార్ హీరోల జాబితాలోకి తీసుకెళ్లడంలో అడ్డుపడుత న్నాయి. టైర్-2 హీరోలలో టాప్ ప్లేస్ దక్కించుకునే అన్ని అర్హతలూ ఉన్నా, ఇప్పటికీ రామ్ ఆశించిన స్థాయికి చేరుకోలేకపోతున్నారు. పూరి జగన్నాధ్ దర్శకత్వంలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ తర్వాత రామ్ కు ఒక హిట్టు పడలేదు. ఆ సినిమా విజయం చూసి మాస్ బాట పట్టిన రామ్, అదే ట్రాక్‌లో వరుసగా ఫ్లాపులు చవిచూశారు. ఈ పరాజయాల వల్ల ఇప్పుడు మళ్లీ తన పాత స్టైల్‌కి, లవ్ స్టోరీల వైపు మళ్లారు.ప్రస్తుతం ‘మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి’ సినిమాతో గుర్తింపు పొందిన దర్శకుడు మహేష్ బాబు పచ్చిగోల దర్శకత్వంలో ఓ రొమాంటిక్ ఎంటర్టైనర్‌లో నటిస్తున్నారు రామ్. ఈ సినిమా పేరు ఆంధ్రా కింగ్ తాలూకా. హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తుండగా, ప్రముఖ నటుడు ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా షూటింగ్ తుది దశలో ఉన్నా, మేకర్స్ నుంచి ఇప్పటివరకు రిలీజ్ డేట్ గురించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో రామ్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో అప్డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ‘పరదా’ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా హాజరైన రామ్, అక్కడ అభిమానుల సందడి మధ్య స్టేజ్ మీద మాట్లాడారు. ఈలలు, అరుపులు పెడుతూ ఫ్యాన్స్ హడావిడి చేయడంతో, “ఇది మన సినిమా ఈవెంట్ కాదు, మన సినిమా ఈవెంట్‌లో మాట్లాడుకుందాం” అంటూ వారిని సున్నితంగా కూల్ చేశారు. అయితే ఆ ఈవెంట్‌లో యాంకర్ నుంచి వచ్చిన ప్రశ్న..”ఆంధ్రా కింగ్ తాలూకా అప్డేట్ ఎప్పుడొస్తుంది?” అన్నదానికి, రామ్ సీరియస్‌గా స్పందిస్తూ, “పరదా సినిమా విడుదలకి ముందే (ఆగస్టు 22కి ముందు) మా సినిమా నుంచి అప్డేట్ ఇస్తాం” అని ప్రకటించారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయ్యారు.





# మెగా హీరోల సందడి

%గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, యంగ్ హీరోలు వరుణ్ తేజ్, సాయి దుర్గా తేజ్ ముగ్గురూ కలిసి దిగిన ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జిమ్‌లో వ్యాయామం అనంతరం ఈ మెగా హీరోలు ముగ్గురూ కలిసి దిగిన ఫోటోను వరుణ్ తేజ్ తన ఇన్ స్టా హ్యాండిల్‌లో పోస్ట్ చేశారు. అయితే ఈ ఫోటోలో ముగ్గురు మెగా హీరోలు ఒకే ఫ్రేమ్ లో కనిపించడం నేపథ్యంలో అభిమానులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఈ ఫోటోని వైరల్ చేస్తున్నారు. వరుణ్ తేజ్ తో పాటు, రామ్ చరణ్, సాయి దుర్గ తేజ్ ముగ్గురు కూడా జిమ్ లో పెద్ద ఎత్తున చెమటలు చిందిస్తున్నారు. ఇలా వర్కౌట్స్ అనంతరం ఈ ముగ్గురు కలిసి ఫోటోలకు ఫోజులిచ్చారు. ఈ ఫొటోకు వీకెండ్‌లో సరదాగా..’ అంటూ వరుణ్ తేజ్ క్యాప్షన్ ఇవ్వగా.. దీన్ని చూసిన అభిమానులు సూపర్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు

## విజయ్ దేవరకొండతో హరీశ శంకర్ మూవీ కెరీర్ నాశనం చేసుకోవద్దంటూ ఫ్యాన్స్ విజ్ఞప్తి

కింగ్‌డమ్ సినిమాతో ఇటీవలే హిట్‌ని అందుకున్న యంగ్ హీరో విజయ్ దేవరకొండ త్వరలో దర్శకుడు హరీశ్ శంకర్‌తో సినిమా చేయబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతోందంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఈ విషయంపై విజయ్ దేవరకొండ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన హీరో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాలని, విజయ్ తన కెరీర్‌ను నాశనం చేసుకోవద్దంటూ విజ్ఞప్తి చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దర్శకుడు హరీశ్ శంకర్‌కి గబ్బర్ సింగ్ తర్వాత చెప్పుకోదగిన స్థాయిలో పెద్ద హిట్ రాలేదన్న విషయం తెలిసిందే. సాయి ధరమ్ తేజ్‌తో సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ సినిమా విజయం అందుకున్న కూడా హరీశ్‌కి పెద్దగా పేరు రాలేదు. ఇక రీసెంట్‌గా అతడి దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమా అయితే రవితేజ కెరీర్‌తో పాటు టాలీవుడ్ టాప్ టెన్ డిజాస్టర్‌లలో ఒకటిగా నిలిచింది. దీంతో హరీశ్ శంకర్ ఎవరితో సినిమా అనౌన్స్ చేస్తున్నాడు అంటే చాలు ఆ సినిమా డిజాస్టర్ అవుతుంది అనే టాక్ ముందే వస్తుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్న ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రం కూడా సనాతన ధర్మం అనే కాన్సెప్ట్‌తో రాబోతుండడంతో ఈ చిత్రం కూడా పవన్ కెరీర్‌లో మరో అట్టర్ ఫ్లాప్‌ని నమోదు చేస్తుందని నెటిజన్లు తెలుపుతున్నారు. ఇదిలావుంటే హరీశ్ శంకర్ త్వరలోనే విజయ్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నాడు అనే వార్తలు వస్తుండటంతో రౌడీ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. విజయ్ తన కెరీర్‌ని తనే నాశనం చేసుకున్న ఇంత బాధపడం కానీ ఇలా చేయకండి అంటూ కామెంట్లు పెడుతున్నారు.ప్రస్తుతం హరీశ్ శంకర్ పవన్ కళ్యాణ్ హీరోగా ‘ఉస్తాద్ భగత్ సింగ్’ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత విజయ్ దేవరకొండతో సినిమా ఉండవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నట్లు సమాచారం. అయితే, ఈ ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613